



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక          ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 158 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 12 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :158 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 12 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## సున్నిత రంగాలపై ఎప్పుడూ స్పష్టమైన వైఖరితో ఉన్నామని వెల్లడి

- అమెరికాతో వాణిజ్య ఒప్పందం... వాణిజ్య శాఖ కార్యదర్శి కీలక వ్యాఖ్యలు
- అత్యంత కీలకమైన రంగాలను దృష్టిలో ఉంచుకొని చర్చలు జరిపామన్న వాణిజ్య శాఖ కార్యదర్శి
- రైతులు, మత్స్యకారులు, పాడి పరిశ్రమలను రక్షించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడి

- మిగతా2లో



## ఇకపై స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి..

- జనగణమన కంటే ముందు తప్పనిసరి: 'వందేమాతరం'పై కేంద్రం కీలక నిర్ణయం
- కొత్త నిబంధనలు విడుదల చేసిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ
- ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరి
- అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరిక

'వందేమాతరం' గీతాన్ని అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, అన్ని పాఠశాలల్లో తప్పనిసరి చేస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ బుధవారం కొత్త నిబంధనలు తీసుకువచ్చింది.

- మిగతా2లో

## మరో 15 ఏళ్లు మనం ఇలాగే

# బలంగా నిలబడాలి

- ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో అభివృద్ధి సాధ్యమని స్పష్టం
- ప్రభుత్వ విజయాలను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలని, సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశం
- కేంద్రం సహకారంతోనే పోలవరం, అమరావతి, స్టీల్ ప్లాంట్ వంటివి గాడిన పడ్డాయని వెల్లడి
- విభేదాలుంటే అంతర్గతంగా చర్చిద్దామని పవన్ పిలుపు





పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మరో 15 ఏళ్ల పాటు ఐక్యంగా, బలంగా కొనసాగాలని, అప్పుడే గుజరాత్ తరహాలో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఏ స్ఫూర్తితో నిలబడ్డామో, అదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో పనిచేసి ఎమ్మెల్యేలు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఎన్నికల నాటి కంటే ఇప్పుడు కూటమిపై ప్రజా మద్దతు మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. “గుజరాత్‌లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అధికారంలో ఉంది. ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైంది. మన రాష్ట్రంలోనూ అదే జరగాలి. మరో 15 ఏళ్ల పాటు మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. అప్పుడే శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడగలం“ అని ఆయన దిశానిర్దేశం చేశారు.

**ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు**

ఈ సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. “అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందరూ సభలోనే ఉండాలి. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజామోదయోగ్యంగా సభను నడుపుదాం“ అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతా

- మిగతా2లో



## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు: ఏపీ గవర్నర్ ప్రసంగం...

- రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడిందన్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఉభయ సభలను ఉద్దేశించి బడ్జెట్ సమావేశాల తొలిరోజు ప్రసంగం
- రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని వెల్లడి
- తలసరి ఆదాయం రూ.2.95 లక్షలకు పెరిగిందని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ పాలనపై 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రక్రియ పక్కాగా గాడిన పడిందని, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ జాగ్రత్తతో కూడిన ప్రాధాన్యతలు, సంస్కరణల ద్వారా రాష్ట్రం వృద్ధి పథంలోకి తిరిగి వస్తోందని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా శాసనసభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 21 నెలల్లో ప్రభుత్వం మౌలిక సంస్కరణలను పూర్తి చేసిందని, అన్ని రంగాల్లోనూ స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు.సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు తమ

- మిగతా2లో

## గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారు



- గవర్నర్ ప్రసంగం అవాస్తవాలు, కల్పితాలతో నిండిన డొల్ల పత్రం అని షర్మిల విమర్శ
- కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపణ
- పోలవరం ఎత్తు తగ్గించి, ఆరోగ్యశ్రీని చంపేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు
- ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, దమ్ముంటే రాజీనామా చేయాలని డిమాండ్

- మిగతా2లో



## ఏం చేద్దాం శ్రీనివాస్?

### అసెంబ్లీ బయట దువ్వాడ శ్రీనివాస్ కు జగన్ పలకరింపు

- ఏడు నెలల క్రితం వైసీపీ నుంచి దువ్వాడ బహిష్కరణ
- జగన్ తో మాట్లాడే ప్రయత్నం చేసిన దువ్వాడ
- వైసీపీ అవకాశం ఇవ్వకపోతే సొంతంగా పోటీ చేస్తానన్న దువ్వాడ

పెన్ పవర్ డెస్క్:వైసీపీ నుంచి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను బహిష్కరించిన సంగతి తెలిసిందే. అయితే, అసెంబ్లీ ప్రాంగణంలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ నుంచి జగన్ బయటకు వస్తున్న సమయంలో ఆయనను దువ్వాడ శ్రీనివాస్ కలిశారు.

- మిగతా2లో

## వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి

### మూడు పార్టీలకు పవన్ కల్యాణ్ సూచన

- చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం
- వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అప్రమత్తంగా ఉండాలని పవన్ సూచన
- హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని వైసీపీ చూస్తోందని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా 11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు.

- మిగతా2లో

## భారత్‌ను అమెరికాకు

# అమ్మేశారు

### కేంద్రంపై రాహుల్ గాంధీ ఫైర్

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- ఆర్థిక మంత్రి నవ్వుతూ ఉంటారు.. మన డేటాతో ఏం చేశారని లోక్‌సభలో ప్రశ్న
- ఈ ఒప్పందంతో దేశ టెక్స్‌టైల్ పరిశ్రమ, రైతులు నాశనమవుతారని ఆరోపణ
- దేశ ప్రయోజనాలను అమెరికాకు అమ్మేశారంటూ సంచలన వ్యాఖ్యలు
- ఇంధన స్వాతంత్ర్యాన్ని కూడా అమెరికాకు తాకట్టు పెట్టారని ధ్వజం



పెన్ పవర్ డెస్క్:లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని, దీని ద్వారా దేశాన్ని, 'భారత మాత'ను అమెరికాకు అమ్మేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్న రాహుల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను లక్ష్యంగా

- మిగతా2లో

## మహారాష్ట్రలో దేశంలోనే మొట్టమొదటి మ్యూజికల్ రోడ్డు..

- ముంబై కోస్టల్ రోడ్డులోని నారిమన్ ప్రాంతం నుంచి వర్లి వైపు వెళ్లే దారిలో సంగీత స్ట్రిప్‌లు
- ప్రారంభించిన ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్
- వాహనదారులకు అలరించనున్న స్లమ్ డాగ్ మిలియనీర్ చిత్రంలోని 'జయహో' పాట

2లో



## ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం.. 11 నిమిషాల్లోనే వెళ్లిపోయిన జగన్

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభలోకి వచ్చిన వైసీపీ సభ్యులు
- గవర్నర్ ప్రసంగానికి పదేపదే అడ్డుతగిలిన వైనం
- ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ పట్టుబట్టిన వైసీపీ

2లో



## ఎడిటర్ వ్యూ

# మదుపర్లకు భద్రత.. మార్కెట్‌కు ముప్పు!

ఈసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ కొందరిని మెప్పించగా.. మరికొందరిని నిరాశపర్చింది. దీని ప్రభావం స్టాక్ మార్కెట్‌పై కూడా పడింది. 1999 తర్వాత మళ్లీ ఆదివారం నిర్వహించిన 'ఫుల్ సెషన్' నష్టాల్లో ముగిసింది. సెన్సెక్స్ సుమారు 1500 పాయింట్లు, నిఫ్టీ సుమారు 500 పాయింట్లు పడిపోయింది. అయితే ఈ బడ్జెట్లో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌కు సంబంధించి 'ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్' విభాగంలో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు చర్చ నీయాంశంగా మారింది. ఇది మదుపర్లకు భద్రతగా కొందరు విశ్లేషిస్తుండగా.. మరికొందరు భవిష్యత్తులో 'మార్కెట్'కు ముప్పు తప్పదేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజా బడ్జెట్‌లో కేంద్రం 'డెరివేటివ్స్ మార్కెట్'కు సంబంధించి పన్నులను భారీగా పెంచింది. స్పెక్యులేషన్‌ను తగ్గించే పేరుతో ఎస్‌టీటీ (సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్) రేట్లను సవరించింది. ఈక్విటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై పన్నును 150 శాతం పెంచింది. మరీ ముఖ్యంగా రిటైల్ ట్రేడర్లు ఎక్కువగా ఆసక్తి చూపించే ఆప్షన్స్ ట్రేడింగ్‌లో.. ప్రీమియం విలువను 50 శాతం పెంచింది. ఫ్యూచర్స్ ఎక్సర్ సైజ్ చేసేటప్పుడు ఉన్న ఎస్టీటీని 20 శాతం పెంచింది. ఈ పన్ను పెంపులను 'సామాన్యుల రక్షణ కవచం'గా కొందరు అభివర్ణిస్తున్నారు.. గతంలో విడుదలైన నివేదికల ప్రకారం.. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ విభాగంలో ట్రేడింగ్ చేస్తున్న వారిలో 90 శాతం మంది నష్టాల పాలవుతున్నారు. స్టాక్ మార్కెట్‌పై పరిజ్ఞానం లేని యువత, వేతన జీవులు.. త్వరగా సంపన్నులవ్వాలనే ఆశతో ఇందులో దిగి ఉన్నది పోగొట్టుకుంటున్నారు. పన్నులు పెంచడం ద్వారా వీరి ప్రవేశాన్ని కఠినతరం చేసినట్లవుతుంది. మరోవైపు స్టాక్ మార్కెట్ అనేది సంపద సృష్టికి వేదిక.. కానీ క్షణాల్లో లాభ నష్టాలను తేల్చే జూదశాలగా కొందరు మార్చేశారు. అధిక పన్నుల వల్ల స్పెక్యులేషన్ ఆధారంగా జరిగే ట్రేడింగ్ తగ్గి.. పెట్టే పెట్టుబడులు స్థిరమైన ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్ల వైపు మళ్లే అవకాశముంది. చిన్న మొత్తాలతో పెద్ద రిస్క్ తీసుకునే ధోరణిని తగ్గించి.. ప్రజల్లో పొదుపు, సురక్షితమైన పెట్టుబడి అలవాట్లను ప్రోత్సహించడానికి ఈ పన్ను పెంపు దోహదపడుతుందనే అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పన్ను పెంపు వల్ల మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ఆందోళనలు సైతం వ్యక్తమవుతున్నాయి. మార్కెట్ సజావుగా సాగాలంటే కొనుగోలు, అమ్మకం దారుల రద్దీ (లిక్విడిటీ/వాల్యూమ్) ఉండాలి. పన్ను భారం వల్ల ట్రేడర్లు మార్కెట్ నుంచి తప్పుకుంటే ట్రేడింగ్ పరిణామం భారీగా పడిపోతుంది. దీని వల్ల పెద్ద ఇన్వెస్టర్లు తమ షేర్లను అమ్ముకోవాలన్నా, కొనాలన్నా ఇబ్బంది అవు తుంది. ఇది మార్కెట్ పతనానికి దారితీయొచ్చుననే ఆందోళన సైతం ఉన్నది. మ్యూచువల్ ఫండ్స్, బీమా సంస్థలు తమ నష్టాల ను తగ్గించుకోవడానికి ఎఫ్ అండ్ ఓ మార్కెట్‌ను వాడుకుంటాయి. ఇప్పుడు పన్నుల పెంపుతో ఇది ఖరీదైన వ్యవహారంగా మారుతుంది. పరోక్షంగా ఈ భారం మళ్లీ సామాన్య మదుపర్లపైనే పడుతుంది. చట్టబద్ధమైన పన్నులు భరించలేక ట్రేడర్లు ప్రభుత్వ నియంత్రణ లేని 'డబ్బా ట్రేడింగ్' లేదా విదేశీ యాప్స్ ద్వారా జరిగే ఫారెక్స్, క్రిప్టో ట్రేడింగ్ వైపు మళ్లే ప్రమాదముంది. అంతేకాకుండా స్టాక్ బ్రోకింగ్ సంస్థలు, ట్రేడింగ్ పై ఆధారపడి జీవిస్తున్న ప్రొఫెషనల్ ట్రేడర్ల ఆదాయంపై ఇది కోలుకోలేని దెబ్బవేస్తుంది. ఫిన్ టెక్ రంగంలో ఉద్యోగాల కోతకు సైతం దారితీయొచ్చు. సామాన్యులను ఆర్థిక నష్టాల నుంచి కాపాడాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిదే అయినా.. దాని కోసం ఎంచు కున్న మార్గం మార్కెట్ సమతుల్యను దెబ్బతీయొద్దు. ప్రభుత్వం మార్కెట్ పరిస్థితులను నిశితంగా గమనిస్తూ.. అవసరమైతే భవిష్యత్తులో దిద్దుబాటు చర్యలు చేపడితే బాగుంటుంది.

## వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ హిందూమతాన్ని గౌరవిస్తారని అన్నారు. మన ప్రభుత్వంపై జగన్, ఆయన పార్టీ చేసే కుట్రలను గుర్తించాలని అన్నారు.

అనంతరం, పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే అవసరమైన విషయం ఎంత మాట్లాడామనేది ముఖ్యమని అన్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి, తాను ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేసినట్లు చెప్పారు. అందుకే తమను కలిసిన ప్రతి సంస్థకు ముఖ్యమంత్రి క్లుప్తంగా ఏడు నిమిషాల్లోనే విషయం చెప్పి ముగించేవారని గుర్తు చేసుకున్నారు. అందుకే తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి కలవగలిగారని అన్నారు. శాసనసభలో కూడా సభ్యులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. జగన్ పలకరింపు అనంతరం మీడియాతో దువ్వాడ మాట్లాడుతూ... త్వరలోనే జగన్ ను కలుస్తానని, వైసీపీలో అవకాశం ఇవ్వకుంటే, సొంతంగా పోటీ చేసి తన బలం చూపిస్తానని అన్నారు. శాసనమండలిలో తన వ్యక్తిగత అజెండాతో ముందుకు వెళతానని, ప్రజా సమస్యలను ప్రస్తావిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో భక్తుల వైపు మాట్లాడతానని అన్నారు.

# మరో 15 ఏళ్లు మనం ఇలాగే బలంగా నిలబడాలి

- మొదటి పేజి తరువాయి

క్రమంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుంది**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని చంద్రబాబు వివరించారు. "వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టామంటే దానికి కేంద్రం చేయూతే కారణం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇవ్వకపోయి ఉంటే అవి ముందుకు కదిలేవి కావు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తున్నామంటే అది కేంద్రం సాయంతోనే. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం తన పాలసీనే మార్చుకుంది. ఫలితంగా, మొదటిసారిగా స్టీల్ ప్లాంట్ ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలు సాధించింది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామంటే దాని వెనుక కేంద్రం అండ ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఎమ్మెల్యే ఓన్ చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలు ఎదుర్కొన్న అణచివేతను చంద్రబాబు గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను విశాఖలో హోటల్ గదికే పరిమితం చేయడం, తన అరెస్టు సమయంలో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలను ప్రస్తావించారు. అలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఐక్యంగా నిలబడి గెలిచామని, ఈ స్ఫూర్తిని ఎప్పటికీ మరువకూడదని హితవు పలికారు.

**కూటమి ధర్మానికి కట్టుబడి ఉందాం: పవన్ కల్యాణ్**

ముఖ్యమంత్రి అభిప్రాయంతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిగా ఏకీభవించారు. గత 20 నెలలుగా ఐక్యంగా పనిచేసి, వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ప్రగతి బాట పట్టిస్తున్నామని అన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం మరో 15 ఏళు కూటమి కలిసి ఉంటుంది. ఐక్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ అవసరం. పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే, వాటిని అంతర్గతంగా కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# సున్నిత రంగాలపై ఎప్పుడూ స్పష్టమైన వైఖరితో ఉన్నామని వెల్లడి

వాణిజ్య ఒప్పందాలలో, సున్నిత రంగాలపై భారతదేశం ఎల్లప్పుడూ స్పష్టమైన వైఖరితో చర్చలు జరిపిందని, అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలోనూ వ్యవసాయం సహా కీలక రంగాల ప్రయోజనాలను కాపాడేలా ముందుకు వెళ్లామని భారత వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వెల్లడించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. దేశానికి అత్యంత కీలకమైన రంగాలను దృష్టిలో ఉంచుకుని స్పష్టమైన వైఖరితోనే వాణిజ్య చర్చలు జరిపినట్లు తెలిపారు. అన్ని ఒప్పందాల విషయంలో ఇలా స్పష్టమైన వైఖరితోనే ఉన్నామని అన్నారు. మన రైతులు, మత్స్యకారులు, పాడిపరిశ్రమ సహా ప్రభావితమవుతాయని భావించిన రంగాలను దృష్టిలో ఉంచుకుని, వాటిని రక్షించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. భారత్, అమెరికా ఉమ్మడి ప్రకటనను చట్టబద్ధమైన ఒప్పందంగా మార్చడానికి ఇరు దేశాలు పనిచేస్తున్నాయని, మార్చి నెలాఖరు నాటికి దీనిని ఖరారు చేసి సంతకాలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఒప్పందాలలో సున్నితమైన రంగాలకు రక్షణ కల్పించామని, అంతగా సున్నితం కానటువంటి రంగాల విషయంలో మాత్రం మన మార్కెట్‌ను తెరిచేందుకు సుంకాలను ఉపయోగించామని తెలిపారు. కీలకమైన మన ఉత్పత్తులు ఉన్న రంగాల్లో మాత్రం మార్కెట్ ఇవ్వలేమని అమెరికాకు స్పష్టం చేశామని అన్నారు.

# ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం.. 11 నిమిషాల్లోనే వెళ్లిపోయిన జగన్

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్నారు. మరోపక్క, శాసనసభకు వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి జగన్ చేరుకున్నారు. 'ప్రతిపక్ష హోదా ఇవ్వాలి' అనే ప్లకార్డులను, బ్యానర్లను పట్టుకుని వీరు అసెంబ్లీకి చేరుకున్నారు. వైసీపీ సభ్యులంతా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ వచ్చారు. గేట్ నెంబర్ 4 నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ వీరు సభలోకి వెళ్లారు.

గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో ఆయన ప్రసంగానికి పదేపదే ఆటంకం కలిగిస్తూ వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ నినదించారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే, 11 నిమిషాల వ్యవధిలోనే గవర్నర్ ప్రసంగాన్ని బాయ్ కాట్ చేసి, సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. సభ నుంచి బయటకు వచ్చిన వెంటనే జగన్ తన కాన్వాయ్ లో తాడేపల్లిలోని నివాసానికి వెళ్లిపోయారు. దీంతో, సభలో జగన్ ఏదైనా మాట్లాడతారేమోనని ఎదురు చూసినవారంతా నిరాశకు గురయ్యారు. ప్రస్తుతం సభలో గవర్నర్ ప్రసంగం కొనసాగుతోంది.

# గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారు

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా డొల్లగా, అవాస్తవాలు, కల్పితాలతో నిండి ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు కొన్ని మెరుగులు దిద్ది చదివినట్లుగా ఉందని, రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి దశ, దిశ లేదని ఆమె ఎద్దేవా చేశారు. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి పాలనపై విజన్ గానీ, విజ్ఞత గానీ లేవని, సుపరిపాలన, సమతూకం మచ్చుకైనా కనిపించడం లేదని దుయ్యబట్టారు.

సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని షర్మిల విమర్శించారు. రూ. 33 వేల కోట్లతో వాటిని అమలు చేస్తున్నామని చెప్పడం పూర్తిగా బూటకమని అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ అడ్రస్ లేకుండా పోయిందని, తల్లికి వందనం కింద 20 లక్షల మంది విద్యార్థులను, అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని, గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రావడం లేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదని, కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించి దానిలో జీవం తీశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో చంపేశారని, 1.43 కోట్ల కుటుంబాలకు వైద్యాన్ని అందని ద్రాక్ష చేశారని మండిపడ్డారు. రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అనేవి అభూత కల్పనలని కొట్టిపారేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత అంటూ డ్రామాలు ఆడుతున్నారే తప్ప చేతల్లో అది కనిపించడం లేదని అన్నారు. కిలో రూపాయికి టమాటో, ఉల్లి అమ్ముకుంటున్న రైతులను పట్టించుకోకుండా, మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఆదుకున్నామని చెప్పడం దారుణమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ వైఖరిపైనా షర్మిల తీవ్రస్థాయిలో

ధ్వజమెత్తారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది ఒక్కరోజు మురిపెం కోసం కాదని, మైకు ఇస్తేనే మాట్లాడతా అని మారం చేయడానికి అసెంబ్లీకి పంపలేదని అన్నారు. జగన్ తన సొంత అజెండాను పక్కనపెట్టి, ప్రజా అజెండాతో సభకు వెళ్లి అధికార పక్షాన్ని నిలదీయాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై, హామీలపై సభావేదికగా పోరాడాలని సూచించారు. శాసనసభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే జగన్ తన ఎమ్మెల్యేలతో సహా రాజీనామా చేయాలని షర్మిల సవాల్ విసిరారు.

# మహారాష్ట్రలో దేశంలోనే మొట్టమొదటి మ్యూజికల్ రోడ్డు..

ముంబై కోస్టల్ రోడ్ (ఎంసీఆర్పీ) లోని కొంత భాగం దేశీయ మొట్టమొదటి సంగీత రహదారిగా (మ్యూజికల్ రోడ్డు) మారింది. హంగేరియన్ టెక్నాలజీ సహకారంతో కోస్టల్ రోడ్డులోని నారిమన్ ప్రాంతం నుంచి వర్లి వైపు వెళ్లే క్యారేజ్‌వేపై 700 మీటర్ల మేర పలు సంగీత స్ట్రిప్‌లను ఏర్పాటు చేశారు. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు స్లమ్‌డాగ్ మిలియనీర్ సినిమాలోని 'జయహో' పాటను వినిపించనుంది.

ఈ పాటను దేశానికి అంకితం చేయడానికి, ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి ఈ విధంగా డిజైన్ చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ మ్యూజికల్ రోడ్డు ఈ మార్గం గుండా వాహనదారులను అలరిస్తుందని అన్నారు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ.6.21 కోట్ల వ్యయం అయినట్లు అధికారులు తెలిపారు.

ముంబై కోస్టల్ రోడ్డు

కారిడార్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ఈ రహదారి దేశంలోనే మొట్టమొదటి మ్యూజికల్ రోడ్డుగా నిలుస్తుందని అన్నారు. ఇటువంటి మ్యూజికల్ రహదారులు హంగేరీ, జపాన్, దక్షిణ కొరియా, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో మాత్రమే ఉన్నాయని అన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దీనిని ఈరోజు ప్రారంభించారు.

# ఏం చేద్దాం శ్రీనివాస్?

- మొదటి పేజి తరువాయి

ఆయనను చూసిన జగన్ పలకరించారు. ఏం చేద్దాం శ్రీనివాస్? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి ధర్మానతో ఉన్న అంశాలపై మాట్లాడాలని జగన్ ను దువ్వాడ కోరారు. దీంతో, తాడేపల్లిలోని తన నివాసానికి రావాలని జగన్ ఆయనకు చెప్పారు. అక్కడి నుంచి తన కాన్వాయ్ ఎక్కి తాడేపల్లికి బయల్దేరారు. కొన్ని వివాదాల నేపథ్యంలో ఏడు నెలల క్రితం వైసీపీ నుంచి దువ్వాడను బహిష్కరించారు. అప్పటి నుంచి పార్టీతో సంబంధం లేకుండా దువ్వాడ ఉంటున్నారు. శాసనమండలి సమావేశాలకు మాత్రం తప్పకుండా హాజరవుతున్నారు. ఈ క్రమంలో, ఈరోజు అసెంబ్లీని వాకౌట్ చేసి జగన్ వెళ్లిపోతున్న సమయంలో ఆయనకు దువ్వాడ ఎదురయ్యారు. జగన్ పలకరింపు అనంతరం మీడియాతో దువ్వాడ మాట్లాడుతూ... త్వరలోనే జగన్ ను కలుస్తానని, వైసీపీలో అవకాశం ఇవ్వకుంటే, సొంతంగా పోటీ చేసి తన బలం చూపిస్తానని అన్నారు. శాసనమండలిలో తన వ్యక్తిగత అజెండాతో ముందుకు వెళతానని, ప్రజా సమస్యలను ప్రస్తావిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో భక్తుల వైపు మాట్లాడతానని అన్నారు.

## ఇకపై స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి..

- మొదటి పేజి తరువాయి

'జనగణమన' వంటి జాతీయ గీతాల కంటే ముందు దీనిని కచ్చితంగా ఆలపించాలని ఈ నిబంధనలలో పేర్కొంది. వందేమాతర గీతం ఆలపించినప్పుడు అందరూ నిలబడాలని పేర్కొంది. అన్ని పురస్కారాలు ఇచ్చే సమయంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని ఈ నిబంధనల్లో పేర్కొంది. జాతీయ గీతం, గేయం పాడుతుండగా అంతరాయం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. తాజాగా విడుదల చేసిన నిబంధనల కింద బాధ్యులకు గరిష్ఠంగా మూడేళ్ళ జైలు శిక్ష విధించనున్నట్లు స్పష్టం చేసింది. సినిమా హాల్స్ వంటి ప్రదేశాల్లో కూడా దీనిని తప్పనిసరి చేసింది. ఈ సందర్భాల్లో నిలబడటాన్ని తప్పనిసరి చేయలేదు.

కేంద్ర ప్రభుత్వం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఈ కొత్త నిబంధనలను విడుదల చేసింది. 1937లో తొలగించిన నాలుగు చరణాలతో కలిపి మొత్తం ఆరు చరణాలను పాడాలని కేంద్రం వెల్లడించింది. స్వాతంత్ర పోరాట సమయంలో ముస్లిం లీగ్ అభ్యంతరాల మేరకు నాలుగు చరణాలను తొలగించిన కాంగ్రెస్, రెండు చరణాలను స్వీకరించింది. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం రెండు చరణాలతోనే 'వందేమాతరం'ను జాతీయ గేయంగా ప్రకటించింది.

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

- మొదటి పేజి తరువాయి

చేసుకుని విమర్శలు గుప్పించారు.

విదేశీ క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లకు పన్ను రాయితీలు ఇవ్వడంపై రాహుల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఆర్థిక మంత్రి నవ్వుతున్నారు, ఆమెకు నవ్వడం అంటే చాలా ఇష్టం. పెద్ద టెక్ కంపెనీలకు 20 ఏళ్ల పాటు పన్ను మినహాయింపు ఇచ్చారు. మన డేటాతో మీరు చేసిందేమిటి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ వాణిజ్య ఒప్పందం కింద టారిఫ్‌లలో చేసిన మార్పులు ఏకపక్షంగా అమెరికాకు మేలు చేసేలా ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. "మొదట్లో మనపై సగటు టారిఫ్ 3 శాతం ఉండేది, ఇప్పుడు అది 18 శాతానికి పెరిగింది. అంటే ఆరు రెట్లు ఎక్కువ. అమెరికా నుంచి దిగుమతులు 46 బిలియన్ డాలర్ల నుంచి 146 బిలియన్ డాలర్లకు పెరుగుతాయి. కానీ మనకు వాళ్లు ఎలాంటి హామీ ఇవ్వలేదు. మనం మాత్రం వారికి కట్టుబడి ఉండాలి. వాళ్లపై మన టారిఫ్ 16 శాతం నుంచి సున్నాకి తగ్గింది, మనపై మాత్రం వాళ్ల టారిఫ్ 3 నుంచి 18 శాతానికి పెరిగింది" అని ఆయన గణాంకాలతో వివరించారు.

ఈ ఒప్పందం వల్ల దేశంలోని టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమవుతుందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. "అమెరికా బంగ్లాదేశ్‌పై సుంకాన్ని సున్నా శాతానికి తగ్గించింది, కానీ భారత్‌పై 18 శాతం విధిస్తోంది. మన టెక్స్‌టైల్ పరిశ్రమదారులు ఏం చేయాలి? వాళ్ల పోటీదారు బంగ్లాదేశ్. వాళ్లు అమెరికా కాటన్‌ను దిగుమతి చేసుకుంటే సున్నా డ్యూటీ. దీంతో మన టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమైపోతుంది" అని అన్నారు. అంతేకాకుండా, ఈ ఒప్పందం దేశ ఇంధన స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తుందని రాహుల్ ఆరోపించారు. "ఇకపై మనం ఏ దేశం నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తుంది, మన ప్రధానమంత్రి కాదు. వాళ్లు మనల్ని పర్యవేక్షిస్తారు. అమెరికాకు నచ్చని దేశం నుంచి భారత్ చమురు కొంటే, మనపై టారిఫ్‌లతో శిక్ష విధిస్తారు" అని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం కాలరాస్తోందని, "పేద రైతులను అణచివేయడానికి తలుపులు తెరిచారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విమర్శల తీవ్రతను పెంచుతూ, "మీరు భారతదేశాన్ని అమ్మేశారని నేను చెబుతున్నాను. దేశాన్ని అమ్మడానికి మీకు సిగ్గుగా లేదా? మన తల్లి భారత్ మాతను అమ్మేశారు" అని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి ఒత్తిడితోనే ఈ ఒప్పందానికి అంగీకరించారని ఆయన ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు లోక్‌సభలో తీవ్ర దుమారం రేపాయి.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు: ఏపీ గవర్నర్ ప్రసంగం...

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వానికి అప్పగించారని గవర్నర్ గుర్తుచేశారు. "గత కొన్నేళ్ల ఆర్థిక ఒత్తిడి తీవ్ర అసమతుల్యతలను సృష్టించింది. అనేక రంగాల్లో గణనీయమైన అప్పులు పేరుకుపోయాయి. అయినా, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, రుణ వ్యయాలను తగ్గించడానికి, విశ్వసనీయతను తిరిగి సంపాదించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. స్వర్ణాంధ్ర దార్శనికతతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన వివరించారు. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక పనితీరు మెరుగుపడిందని గవర్నర్ తెలిపారు. "2025–26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (+ూణూ) గత ఏడాది రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 10.75 శాతం నామమాత్రపు వృద్ధి రేటును సూచిస్తోంది. రాష్ట్ర తలసరి ఆదాయం గతేడాది రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరిగింది. వ్యవసాయ రంగంలో 7.83 శాతం, పరిశ్రమల రంగంలో 9.53 శాతం, సేవల రంగంలో 12.94 శాతం వృద్ధి సాధించాం" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుష్పరిపాలనపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజాధనం దుర్వినియోగం, పోలవరం ప్రాజెక్టును పట్టాలు తప్పించడం, విద్యుత్ రంగం విధ్వంసం, సహజ వనరుల దుర్వినియోగం, అవినీతిమయమైన ఎక్సైజ్ విధానాలు, శాంతిభద్రతల క్షీణతతో పాటు భవిష్యత్ రాజధాని అమరావతిని నాశనం చేసే లక్ష్యంతో చేసిన మూడు రాజధానుల ప్రతిపాదన వంటి అంశాలను ఈ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించామని, క్రమంగా పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాన్ని 'సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన'దిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పరివర్తన యజ్ఞంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన బలంపై విశ్వాసంతో, ఐక్య లక్ష్యంతో ఏపీ ముందుకు సాగుతోందని, ప్రతి పౌరుడూ గౌరవంగా, అవకాశాలతో జీవించే భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# సర్వేలో తప్పులకు తావివ్వద్దు



**భూ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలి ..జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఫిబ్రవరి 11: భూ రికార్డుల తయారీలో ఖచ్చితత్వం, పారదర్శకత అత్యంత కీలకమని, రీ-సర్వే ప్రక్రియలో చిన్నపాటి పొరపాట్లు కూడా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తాయని పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఫేజ్-3 మరియు ఫేజ్-4 రీ-సర్వే బృందాలతో ఆయన జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, పురోగతిపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. సాంకేతిక లోపాలను తక్షణమే సరిదిద్దాలని అన్నారు. లాగిన్ సమస్యలు, డేటాలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. డేటా ఎంట్రీలో ఉన్న వ్యత్యాసాలను గమనించిన ఆయన, ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పునఃపరిశీలించి ఎక్కడా తప్పులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే డేటా నమోదులో పారదర్శకత పాటించాలని, క్షేత్రస్థాయిలో ప్రతి భూమిని నిశితంగా పరిశీలించి, నిర్ధారించుకున్న తర్వాతే రికార్డు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి, రైతులకు భూ హక్కుల పత్రాలు అందేలా చూడాలని ఆదేశించారు. భూ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ప్రతి అధికారి పూర్తి బాధ్యతతో పనిచేసి, తప్పుల్లేని భూ రికార్డులను సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్,తహసీల్దార్లు, రీ-సర్వే డీటీలు, మండల సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## ఐఎఫ్ఆర్ 2026కు సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేయాలి





జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** విశాఖ వేదికగా జరగనున్న ఐఎఫ్ఆర్2026 కార్యక్రమాన్ని సమన్వయంతో, ప్రజలకు ఎలాం టి అసౌకర్యం లేకుండా విజయవంతంగా నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బీచ్ రోడ్డు లో జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం ఆయ న క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, జీవీఎంసీ తది తర విభాగాల అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, ప్రధాన వేదిక, వీఐపీల సిట్టింగ్, వాహ నాల రాకపోకలు, సాధారణ ప్రజల కోసం వస తులు, బారికేడింగ్, క్యూలైన్లు, ఎల్ఈడీ స్క్రీన్లు, పార్కింగ్ సదుపాయాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు వంటి అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని విభా గాల మధ్య సమన్వయం ఉండేలా సమగ్ర ప్రణా ళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.
జెట్టీ ప్రాంతంలో ఉన్న పడవలను తాత్కాలికం గా ఇతర ప్రాంతాలకు తరలించాలని, ఫైర్ షో, డ్రోన్ షో నిర్వహణకు అవసరమైన అనుమతు లు ముందుగానే తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో సమన్వ యం కోసం అదనపు వైర్‌లెస్ కమ్యూనికేషన్ సెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపా రు.ప్రజల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఫస్ట్ ఎయిడ్ కిట్లు, మెడికల్ క్యాంపులు, స్ట్రెచర్లతో కూడిన అంబులెన్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఐఐసీ గ్రౌండ్ వద్ద గ్రౌండ్ లెవెలింగ్, సరిపడా లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు పొదలు తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమాన్ని స్పష్టంగా వీక్షించేం దుకు ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి, లైవ్ స్ట్రీమింగ్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు.
పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, సాధారణ ప్రజల కోసం 100 మొబైల్ టాయిలెట్లు, పార్కిం గ్ ప్రాంతాల్లో ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వైఎంసీఏ నుంచి కాళీమాత ఆలయం వరకు నిర్వహించనున్న కంటింజెంట్ కార్యక్రమం సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, పాల్గొ నేవారికి అదనపు సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ప్రజల సౌకర్యార్థం బీచ్ వైపు వెయ్యి మంది వీక్షించగలిగేలా ప్రత్యేక ఎన్‌క్లోజర్లు ఏర్పాటు చేసి, అక్కడ కూడా ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించా రు. ఐఎఫ్ఆర్2026 కార్యక్రమం ప్రశాంతంగా, క్రమబద్ధంగా, విజయవంతంగా జరిగేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో నేవీ, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయం సిద్ధం

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** అప్పికొండ శ్రీ సోమేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 15వ తేదీన జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా, సురక్షితంగా నిర్వ హించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించి కీలక సూచనలు చేశారు.మహాశివరాత్రి సందర్భంగా పెద్ద సంఖ్య లో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణా ళిక రూపొందించాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తుల సౌకర్యార్థం తాగునీటి సరఫరా, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలన్నారు. ఆలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన చోట తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదు ర్కొనేందుకు వైద్య సిబ్బంది, అంబులెన్సు లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల ని తెలిపారు.
ఈ సమావేశంలో విశాఖపట్నం ఆర్డీవో సుధాసా గర్, డీఎం & హెచ్ఎంఓ జగదీశ్వరరావు, ఎండో మెంట్ శాఖ అధికారులు, ఆలయ ఈవో పద్మా వతి, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎ స్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆనందపురం స్మశాన సమీపంలో ఒకరు అనుమానస్పద మృతి



**ఆనందపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** ఆనందపురం గ్రామపంచాయతీ స్మశానం సమీపంలోని పందుల ఫారంలో బుధవారం ఉదయం ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుడు తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలోని కొండగూడెంకు చెందిన సైనబరపు నాగశివ (38)గా గుర్తించారు. ఆయన గత ఆరు నెలలు గా అదే ఫారంలో వాచ్‌మన్‌గా పనిచేస్తూ భార్య షేక్ ముబీనా ఆలియాస్ (శ్రావణి), (41)తో కలిసి అక్కడే నివసిస్తున్నాడు
బుధవారం ఉదయం భర్త మృతి చెందినట్లు కావ్య '112' నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వగా, సీఐ వాసునాయుడు, నార్త్ సబ్ డివిజన్ (మధురవాడ) ఏసీపీ అప్పలరాజు గారు, మరియు ఎస్ఐ శివ గారు, ఎస్సై హరీష్ గారు & సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. ఏసీపీ అప్పలరాజు గారు ఆధ్వర్యంలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. మృతదేహంపై గాయాలు కనిపించడంతో కేసును అనుమానాస్పద మృతిగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
పోలీసుల ప్రాథమిక విచారణలో దంపతుల మధ్య తరచూ మనస్పర్ధలు ఉండేవని వెల్లడైంది. నాగశివ మద్యం సేవించి భార్యపై శారీరక, మానసిక వేధింపులకు పాల్పడేవాడు. మంగళవారం రాత్రి కూడా ఇద్దరి మధ్య ఘర్షణ జరిగినట్లు తెలిసింది. ఈ క్రమంలో నిద్రలో ఉన్న నాగశివపై మారణ ఆయుధంతో దాడి చేసినట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది.
ఫారం యజమాని ఆసనాల పైడ్రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,ఆనందపురం సీఐ.వాసు నాయుడు ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.


## డబ్బు బంగారం కోసం ! మహిళ దారుణ హత్య



అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు

పరిసరాలను పరిశీలిస్తున్న క్లూస్ టీం







**విశాఖ తూర్పు, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** జీవీఎంసీ 12వ వార్డు దుర్గ నగర్ లో డబ్బు బంగారం కోసం కాపు లక్ష్మీ 45 సం గృహిణి దారుణ హత్య. భర్త కాపు రమణ జీవీఎంసీ క్లాస్ ఫోర్ ఉద్యోగి,అతనికి ఇద్దరు అబ్బాయి అమ్మాయి సంఘటన స్థలానికి పరిశీలించినఏసీపీ అన్నెపు నరసింహామూర్తి. క్లూస్ టీం. ఈరోజు సాయంత్రం సుమారు 6 గంటలకు డయల్ 100 కు ఫోన్ రావడం జరిగిందనీ ఒక మహిళ చనిపోయి ఉంది ఆమె భర్త డ్యూటీ నుండి ఇంటికి వచ్చి చూడగా డ్యూటీ నుండి ఇంటికి వచ్చి చూడగా ఆమె కనిపించకపోవడంతో బెడ్ రూమ్ లో చూసి ఆమె ముక్కునుండి రక్తం కారణంగా గమనించి వెంటనే డయల్ 100 హండ్రెడ్ కి కాల్ చేయడం జరిగిందని. సమాచారం అందుకున్న ఆరిలోవ సి ఐ మల్లేశ్వరరావు. సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆమె అప్పటికే మరణించి ఉండడం అనుమానస్పదముగా కేసు నమోదు చేయడం జరిగిందని పూర్తి వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు


01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


## గడ్డిమందు తాగి మహిళ ఆత్మహత్య.



**ఆనందపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** ఆర్థిక ఇబ్బందులు,కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆనందపురం మండలం నేల్తేరులో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన పాండ్రంకి లీల (48) బుధవారం మృతి చెందింది.గత కొన్ని రోజులుగా లీల తన కుమారుడిని డబ్బులు
అడుగుతోంది.ఈక్రమంలో మంగళవారం కుమారుడికి వీడియో కాల్ చేసి డబ్బుల విషయమై వాగ్వాదానికి దిగింది.మనస్తాపానికి గురైన ఆమె, వీడియో కాల్‌లో ఉండగానే గడ్డిమందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించగా,చికిత్స పొందుతూ బుధవారం ఉదయం ప్రాణాలు కోల్పోయింది.మృతురాలి భర్త శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు సీఐ వాసునాయుడు పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం



**ఆనందపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** ఆనందపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎన్ చరణ్ అనే విద్యార్థి ఎముకల కేన్సర్ తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయిని శ్రీవిద్య హెచ్ ఎమ్ ల చొరవతో ఉపాధ్యాయులు,వారి బంధువులు,మిత్రులు, విద్యార్థులు, తల్లిదండ్రుల ద్వారా చికిత్స నిమిత్తం విరాళాలు సేకరించి, మొత్తం రూ 1,85,000 ను పాఠశాల హెచ్ ఎం కామేశ్వరరావు పాఠశాల ఎక్స్ అఫీషియో మెంబర్ సత్యమూర్తి చేతుల మీదుగా బాధితునికి అందజేశారు.
వివరాలలోకి వెళ్తే
పద్మనాభం మండలం గంధవరం గ్రామానికి చెందిన నానిగిరి సత్యనారాయణ కొన్నాళ్ళ క్రితం భార్య,ఇద్దరు పిల్లలతో కలసి బతుకు తెరువు కోసం ఆనందపురం వచ్చి కూలిపని చేసుకుంటూ జీవించేవారు. అయితే ఒక సంవత్సరం క్రితం గొంతు కేన్సర్ తో సత్యనారాయణ మరణించడంతో అతని భార్య లక్ష్మి దినసరి కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ ఉంది. నెల రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడు చరణ్ కు వైద్య పరీక్షలు చేయించగా ఎముకల కేన్సర్ అని తెలిసి హతాశు రాలైంది. వైద్యం కోసం కొన్ని లక్షల రూపాయలు అవసరం అయి దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న విషయం పాఠశాలలో తెలిసి ఉపాధ్యాయులు సమయానికి స్పందించి వైద్య ఖర్చుల కోసం విరాళాలు సేకరించి, తమ కుటుంబానికి ఇంత గొప్ప సహకారం అందించడం తో ఉపాధ్యాయులు,దాతల దాతృత్వానికి బాధితుని తల్లి లక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు, ఇటువంటి విలువలు నేర్పే పాఠశాలలో తమ పిల్లలు చదవడం తమ అదృష్టం అని ఆనందభాష్పాలతో పలికారు. దాతలు ఇంకెవరైనా ముందుకు వచ్చి తమ కుమారుని ప్రాణాలు కాపాడేందుకు సహాయం చేయమని చేతులెత్తి విన్నవిస్తున్నారు

# మార్చి 16 నుంచి పదోతరగతి పరీక్షలు





### హాజరు కానున్న 23,523 మంది విద్యార్థులు

### జిల్లా వ్యాప్తంగా 119 పరీక్షా కేంద్రాలు

### పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. ఫిబ్రవరి 11 :** మార్చి 16 నుంచి ఏప్రెల్ 1వ తేదీ వరకు జరిగే పదోతరగతి పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. టెన్త్, ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై తమ ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, ఆయా శాఖలకు దిశానిర్ధేశం చేశారు. ఈ సారి పదోతరగతి పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 23,523 మంది హాజరు కానున్నారని, వీరిలో 22,959 మంది రెగ్యులర్, 564 మంది ప్రయివేటు విద్యార్థులు ఉన్నారని కలక్టర్ తెలిపారు.
వీరికోసం 119 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతీ పరీక్షా కేంద్రాన్ని తాహసీల్దార్లు, ఎంపిడిఓలు లేదా మున్సిపల్ కమిషనర్లచేత తనిఖీ చేయించి, సోమవారం నాటికి తమకు నివేదికను సమర్పించాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ఏడు ఫ్లయింగ్ స్క్వాడ్లు, 29 స్టోరోజ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నామని, సుమారు 1350 మంది ఇన్విజిలేటర్లను వినియోగిస్తున్నామని చెప్పారు. పరీక్షా కేంద్రాలవద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ విధించాలని ఆదేశించారు. స్ట్రాంగ్‌రూమ్ వద్ద చేయాల్సిన భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలను కనీసం అరగంట ముందుగానే చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. తమ పరీక్షా కేంద్రం వివరాలు హాల్‌టిక్కెట్‌పై క్యూఆర్ కోడ్ రూపంలో ముద్రించి ఉంటాయని, విద్యార్థులు స్కాన్ చేసి వాటిని చూసుకోవచ్చునని చెప్పారు. వీలైతే పరీక్షలకు ముందుగానే తమ పరీక్షా కేంద్రాన్నిచూసుకోవడం మంచిదని సూచించారు. అలాగే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విధంగా వేళలను సవరించి బస్సులను నడపాలని ఆర్టిసిని ఆదేశించారు. ప్రతీ కేంద్రంవద్ద ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు విద్యుత్ సరఫరా ఆటంకం లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ ఇ.మురళి, డిఈఓ యు.మాణిక్యంనాయుడు, ఆర్ఐఓ ఎస్.తవిటినాయుడు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, డిపిటిఓ రాజేశ్వరి, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జియ్యమ్మవలసలో నేడు 'ప్రత్యేక గ్రీవెన్స్' కార్యక్రమం ఎంపీడీఓ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, జియ్యమ్మవలస. ఫిబ్రవరి 11 :** జియ్యమ్మవలస మండల కేంద్రంలో ఈనెల 12వ తేదీ గురువారం మధ్యాహ్నం 3.00 గంటలకు మండల స్థాయి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలపై వినతులను నేరుగా కలెక్టర్‌కు అందజేయవచ్చని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారం, నివేదికలతో ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వివరించారు.

## శ్రీ సంపత్ వినాయకుని దర్శించుకున్న సిని నటుడు సుమన్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. ఫిబ్రవరి 11 :** విజయనగరం కొత్తపేటలోని శ్రీ సంపత్ వినాయక స్వామి వారిని సినీ నటుడు సుమన్ బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ప్రదాన అర్చకులు, కమిటి సభ్యులు యడ్ల పైడిరాజు పూర్ణ కుంభంతో సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసారు. విజయనగరం జిల్లాలో సినిమా షూటింగ్ నిమిత్తం జిల్లాకు వచ్చినప్పుడు సుమను గతంలో కొత్తపేటలోని శ్రీ సంపత్ వినాయక స్వామివారిని దర్శించకోగా మరళా నేడు స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చినట్లు సుమన్ వెల్లడించారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఫిబ్రవరి 11 :** 15.02.2026 నాడు మహాశివరాత్రి పర్వదినాన భక్తుల సౌకర్యార్థం ఏపిఎస్ఆర్టీసి శ్రీకాకుళం రీజియన్ పరిధిలో గల అన్ని ప్రముఖ శైవ క్షేత్రాలుకు ప్రత్యేక బస్సులు నడుపనున్నారు. పలాస డిపో నుండి సాబకోటకు 10 బస్సులు, టెక్కలి డిపో నుండి రావివలసకు 5 బస్సులు, శ్రీకాకుళం డిపో నుండి రామతీర్థంకు 15 బస్సులు నడపనున్నారు. అలాగే 18వ తేదీన శ్రీముఖలింగం చక్రతీర్థ స్నాన మహోత్సవంకు శ్రీకాకుళం 2 డిపో నుండి 10 బస్సులు, టెక్కలి డిపో నుండి 5 బస్సులు నడపనున్నారు. భక్తులు యావన్మంది ఈ సదుపాయంను ఉపయోగించుకోవలని ఆర్టీసీ అధికారులు కోరారు..

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి ..సిఐటియు పిలుపు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఫిబ్రవరి 12:** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విచిత్ ప్రైవేటీకరణ ఆపాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం అమలు చేయాలని అంగనవాడి ఆశ, మధ్యాహ్నం భోజనం స్కీం వర్కర్లకు రెగ్యులర్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న జరగబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు నరసన్నపేట కమిటీ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కట్టు బానిసులుగా చేసే లేబర్ కోడ్ లను రద్దు చేసేవరకు తమ పోరాటం కొనసాగుతుందని సిఐటియు మండల కన్వీనర్ వై చలపతిరావు అన్నారు. స్కీం వర్కర్లకు అంగనవాడి ఆశ మధ్యాహ్నం భోజనం కార్మికులను గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని రాజకీయ వేధింపులు ఆపాలని అన్నారు. నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం అమలు చేయాలని చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఆదుకోవాలని తెలిపారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులకు పెనాల్టీలు విపరీతంగా పెరగాయని దీనివల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో టాక్సీ రైస్ మిల్ వర్కర్స్ అంగనవాడి ,ఆశ ,మధ్యహ్నం భోజనం కార్మికులు వీఆర్ఏ కార్మిక వర్గం అందరికీ సమ్మెలో పాల్గొని ప్రసారం చేపట్టారు.

## నేడు విజయనగరం జెఎన్టీయూలో జాబ్ ఫెయిర్

### నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఫిబ్రవరి 11 :** విజయనగరం జెఎన్టీయూ-జీవి, నిర్మాణ్ ఆర్గనైజేషన్ -ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌తో కలిసి ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ ఉద్యోగాల అభ్యర్థుల కోసం ఫిబ్రవరి 12న ఉదయం 9:00 గంటల నుండి జాబ్ ఫెయిర్-2026ను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ జాబ్ ఫెయిర్‌లో మేధా సర్వో, రాయల్ ఎన్‌ఫీల్డ్, టాటా ఎలక్ట్రానిక్స్, వోల్టాస్, కియా మోటార్స్, హ్యుండాయ్, యోకో హామా వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. 18 నుంచి 25 ఏళ్ల లోపు వయసు ఉండి 2023, 2024, 2025 సం.లలో పాసైన బ్యాచ్ లతో పాటు 2026లో బయటకు రానున్న బ్యాచ్ కూడా అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు రూ.100లు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. కావున ఆసక్తి, అర్హులైన యువతకు ఈ జాబ్ ఫెయిర్- 2026 లో పాల్గొని తద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని పిలుపు నిచ్చారు. ఇతర వివరాల కొరకు 99087 25855 నెంబరును సంప్రదించాలని పేర్కొన్నారు.

## పారమ్మకొండకు విచ్చేసే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



### మహా శివరాత్రి దృష్ట్యా పటిష్ట భద్రతా చర్యలు

### భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకుని ఆనందంగా వెళ్లాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పాచిపెంట. ఫిబ్రవరి 11 :** మహాశివరాత్రి పురస్కరించుకుని పారమ్మకొండ దేవాలయంకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్ర పరిసరాల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని, భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. క్యూ లైన్ల క్రమబద్ధీకరణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకుని ఆనందంగా ఇంటికి చేరుకునేలా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం పాచిపెంట మండలం పారమ్మకొండపై ఉన్న పారమ్మ తల్లి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టరుకు ఈఓ, అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పారమ్మతల్లి చిత్రపటాన్ని కలెక్టర్ కు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన పారమ్మకొండ దేవాలయాన్ని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం కొండపై ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొండపై ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రతి చోటా డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలని, తడి చెత్త - పొడి చెత్త వేరు చేసేలా ఫ్లెక్సీల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. కొండ దిగి వచ్చిన భక్తులకు కాళ్ళ నొప్పుల నుండి ఉపశమనం కలిగించేలా 'గోరువెచ్చని నీటి' సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, దీనికి అతి తక్కువ రుసుము వసూలు చేయాలని సూచించారు. అలాగే తినుబండారాల స్టాల్స్ కూడా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. భక్తులద కు అవసరమైన సాయం అందించేందుకు వాలంటీర్లను సిద్ధం చేయాలని, వారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ ఏర్పాట్ల ద్వారా భక్తులకు మరింత మెరుగైన సేవలందించడమే లక్ష్యం కావాలని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ టి.రమేష్, తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా సర్వజన ఆసుపత్రిని మెడికల్ కాలేజీకి తరలించండి.భీశెట్టి

### సర్వజన ఆసుపత్రిలో నిరసన తెలిపిన పౌరవేదిక బృందం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. ఫిబ్రవరి 11 :** విజయనగరం జిల్లా సర్వజన ఆసుపత్రి(జీజీ హెచ్)లో మౌలిక సదుపాయాలు లేక రోగులకు సరిగా వైద్యం అందని పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇరుకు గదుల్లో వైద్యం అందించలేని పరిస్థితిలో ఉన్నత స్థాయి డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని పాలకులు వెంటనే తగిన చర్యలు తీసుకొని, జిల్లా సర్వజన ఆసుపత్రిని ఆధునికంగా నిర్మించిన ప్రభుత్వ మెడకల్ కాలేజీకి తరలించాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి,ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లను కోరారు. బుధవారం పౌర వేదిక, వివిధ స్వచ్ఛంద సంస్థల బృందంతో ఆసుపత్రిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు 2024 నవంబర్ నెలలో మూడు రోజుల పాటు జిల్లా పౌర వేదిక బృందం ఆసుపత్రిలో పర్యటించి రోగులు, డాక్టర్లు, సిబ్బంది ఇబ్బందులను తెలుసుకొని వివరాలతో కూడిన నివేదికను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, మంత్రి, జెడ్పి చైర్మన్ లకు అందచెయ్యడం జరిగిందని జిల్లాలోని ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా కూడా పాలకులు మౌనం వహించడం బాగోలేదని భీశెట్టి ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతిరోజూ 15 వందల పైగా ఒపి నమోదు జరుగుతోందని, ఇక్కడ మౌలిక సదుపాయాలు లేక అత్యవసరంగా బెడ్స్ చాలక రోగులు పడుతున్న ఇబ్బందులు చూసి డాక్టర్లు, సూపరెండెంట్,సిబ్బంది ఆందోళన చెందుతున్నారని, ఆసుపత్రిలో భయంకరమైన వాతావరణం చూసి కొంతమంది రోగులు ఆదిరిపోతున్నారని, వైద్యం అందించే ప్రొఫీసర్లు, అసిస్టెంట్ ప్రొఫీసర్లు, అసోసియేట్ ప్రొఫీసర్ల ఇబ్బందులు తెలుసుకోవలసిన బాధ్యత పాలకులపై ఉందని, ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నా సామాన్యులకు వైద్యం అందకుండా చేస్తున్నారంటే అర్థమేమిటని ప్రశ్నించారు. నిరసన అనంతరం ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ అల్లు పద్మజ కి వినతి పత్రాన్ని అందచేశారు ఈ నిరసనలో పౌర వేదిక ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ పిడకల ప్రభాకరరావు, రామ్మోహన్ రావు, ప్రజా సంఘాలు నేతలు, దవడ కొండబాబు, మీనా నాయక్,స్రవంతి నాయక్, మరిసర్ల కృష్ణమూర్తి నాయుడు, పోలీసు అకాడమీ కృష్ణా రెడ్డి, ప్రజా సంకల్ప వేదిక అధ్యక్షురాలు జి. మానస, ఈశ్వర ప్రసాద్, పట్నాల శ్రీను, వెంకటేశ్, గ్యాస్ ఏజెన్సీ శ్రీనివాస్, జగదీశ్, గోపి, మణి, నాగభూషణం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




## యువత కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలి. .. డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున

- గ్రూప్- 2 విజేతకు సత్కారం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. ఫిబ్రవరి 11 :** యువత కష్టపడే తత్వాన్ని అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని విజయనగరం జిల్లా డిసిసిబి చైర్మన్, తెదాపా అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు.
బుధవారం విజయనగరం డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో చీపురుపల్లి నియోజకవర్గం గుర్ల మండలం కొండ గంద్రేడు గ్రామానికి చెందిన బోడసింగి రమణ గ్రూప్-2లో డిప్యూటీ తహసిల్దార్ పోస్ట్ కు ఇటీవల ఎంపికకావడంతో ఆయనను నాగార్జున ఘనంగా సత్కరించారు.
పేద కుటుంబానికి చెందిన యువకుడు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవడం గొప్ప విషయం అన్నారు. జిల్లాకు చెందిన యువత కష్టపడి ఉన్నత ఉద్యోగ, విద్యా అవకాశాలను దక్కించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడానికి పరిశ్రమలు ఏర్పాటుకు ఎనలేని శ్రమ చేస్తున్నారు.
ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు మునకాల ఆదినారాయణ, మామిడి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.

### మాజీ ఎమ్మెల్యే నాగులంపల్లి. ధనలక్ష్మి..

**అడ్డతీగల, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే నాగులంపల్లి. ధనలక్ష్మి స్వగ్రామమైన అడ్డతీగల మండలం రాజం పాలెం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాగులంపల్లి. ధనలక్ష్మి మాట్లాడుతూ, తిరుపతి లడ్డు ప్రసాదంపై జరిగిన విష ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.దేశంలో ప్రసిద్ధిగాంచిన తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు కూటమి నేతలు చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని, కోర్టుకు సమర్పించిన సిట్ చార్జ్‌షీట్‌లో స్పష్టంగా తేలిందని ఆమె తెలిపారు. కోర్టు ముందు నిజాలు బయటపడినప్పటికీ, రాజకీయ లబ్ధి కోసం ఇంకా తప్పుడు ప్రచారాలను కొనసాగించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.చార్జ్‌షీట్‌కు విరుద్ధంగా, నెయ్యి కల్తీ అంశాన్ని మళ్లీ రెచ్చగొట్టే ప్రయత్నంలో భాగంగా, పట్టణ కేంద్రాల్లో వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఫోటోలతో దుష్ప్రచారం చేస్తున్నారని , వాటిని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా తెలుగుదేశం పార్టీ ప్రజల్లో అయోమయం సృష్టిస్తుందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తోందని ధనలక్ష్మి ఆరోపించారు.
లడ్డులో ఎటువంటి జంతు కొవ్వు, ఫిష్ ఆయిల్ కలవలేదని, అధికారికంగా నిర్ధారణ అయిన నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం తమ తప్పును ఒప్పుకొని, దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది వెంకటేశ్వర స్వామి భక్తులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ధనలక్ష్మి డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలతో చెలగాటం ఆడిన ఈ విష ప్రచారానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి కోరారు.

# ఏఐ ప్రాధాన్యతపై విజ్ఞాన్ దువ్వాడలో నౌసెన్‌బాగ్ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం





ఈ

**గాజువాక : పెన్ పవర్ ,ఫిబ్రవరి 11 :**విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆటోనమస్, దువ్వాడలో పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ కేంద్రీయ విద్యాలయ నెం. 2, నౌసెన్‌బాగ్ విద్యార్థుల కోసం విద్యా సందర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్శనలో ప్రధాన ఆకర్షణగా వివిధ రంగాల్లో వేగంగా విస్తరిస్తున్న ఏఐ ప్రభావం అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సును విజ్ఞాన్ సి.ఎస్.ఇ విభాగాధిపతి డా. మోహన్ మోహంతి నిర్వహించారు. ఆయన ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఆర్థిక రంగం, సైబర్ భద్రత, రోబోటిక్స్ తదితర రంగాల్లో ఏఐ తెస్తున్న విప్లవాత్మక మార్పులను విద్యార్థులకు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో ఏఐ ప్రాధాన్యత మరియు భవిష్యత్ ఉపాధి అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.విద్యార్థులు కళాశాల క్యాంపస్‌లోని ఆధునిక ప్రయోగశాలలు, పరిశోధన కేంద్రాలు, ఆవిష్కరణ సదుపాయాలు మరియు కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించారు. అధ్యాపకులు కొనసాగుతున్న పరిశోధన ప్రాజెక్టులను ప్రదర్శిస్తూ, పాఠ్యాంశాలలో ఆధునిక సాంకేతికతల సమన్వయాన్ని వివరించారు. సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్ విద్యార్థులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు అనుగుణంగా సిద్ధం కావాలని, ఉన్నత విద్యలో ఉత్తమత సాధించాలని ప్రోత్సహించారు. డీన్ అడ్మిషన్స్ డా. కె. మధుసూధనరావు సంస్థలోని విద్యా కార్యక్రమాలు మరియు ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక కోర్సుల సమగ్రతను వివరించారు.ఈ కార్యక్రమాన్ని డా. కె.కె. దీపిక, అసోసియేట్ ప్రొఫెసర్ ఈఈఈ సమర్థవంతంగా సమన్వయం చేయగా, మొత్తం కార్యక్రమం డీన్ అడ్మిషన్స్ డా. కె. మధుసూధనరావు పర్యవేక్షణలో జరిగింది. ఆతిథ్య ఏర్పాట్లను డా. చ. హరి గోవిందరావు, డీన్ అడ్మిన్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూధనరావు, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు కేంద్రీయ విద్యాలయ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థుల అకాడమిక్ అవగాహన మరియు వృత్తిపర మార్గదర్శనానికి విజ్ఞాన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు .



## నేడు జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి కొర్ర త్రినాద్, సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 11.**కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన కార్మికుల వ్యతిరేక చట్టాలను లేబర్ కోడ్స్ ను తిప్పికొట్టేందుకు దేశ వ్యాప్త సమ్మెకు అన్ని వర్గాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొర్ర త్రినాద్, సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు అన్నారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులకు సమాన వేతనం చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికుల వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలో జరిగే సమ్మెను అన్ని వర్గాల కార్మిక సంఘాలు కార్మికులు విధిగా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాటుబోయి సత్యనారాయణ, ఆదివాసి గిరిజన సంఘం నేతలు ఎం ఎం శ్రీను, గాసిరందొర, బీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు......

- చమ్మచింత సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎంపీడీవో ఎం.సత్య శ్రీనివాస్....



**నాతవరం, పెన్ పవర్ (ఫిబ్రవరి 11):** మండలంలో గల చమ్మచింత గ్రామ సచివాలయాన్ని బుధవారం మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా సచివాలయంలోని హాజరు పట్టిక,మూమెంట్ రిజిస్టర్‌లను పరిశీలించారు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని,సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.అలాగే గ్రామంలో ఇంటి పన్నుల వసూళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అనంతరం సచివాలయ సిబ్బందితో సమావేశమై సమయపాలన పాటించాలని,సచివాలయానికి వచ్చే ప్రజలకు త్వరితంగా మరియు సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు.విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.తదనంతరం గ్రామంలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్నారావు, చమ్మచింత సర్పంచ్ వెలగాడ కొండబాబు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం...!



**ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎల్. దేవమణి**

**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 11:** బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్ దేవమని కోరారు. బుధవారం మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అతి మారుమూల గ్రామాలైన మఠం భీమవరం , పోతవరం, చీడికోట ,వాలుగూడెం, చిలకపాలెం గ్రామాల్లోని గల అంగన్వాడీ కేంద్రాలు ను సిడిపిఓ దేవ మణి ఆధ్వర్యంలో సూపర్వైజర్లు , బిపిసి తో కలిసి పర్యటించి అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. బుధవారం ఈ సందర్భంగా
బాల్య వివాహ ముక్తుభారత్ కార్యక్రమంలో భాగంగా పోతవరం గ్రామంలో గర్భిణీలు, బాలింతలకు గ్రామ పెద్దలు కు బాల్య వివాహ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని అవగాహన కల్పించి, బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. అనంతరం ర్యాలీ చేసి, ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందుతున్న సేవలను వారికి వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న లబ్దిదారులు అందరూ పోషన్ ట్రాకర్ యాప్ లో ఆధార్ కార్డు ద్వారా నమోదు చేసుకోవడం, అలాగే ప్రతినెల లబ్ధిదారులందరూ టి హెచ్ ఆర్ పంపిణీ ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా మాత్రమే తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం లో ప్రీస్కూల్ పిల్లలందరినీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంచి పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని, అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న ప్రీస్కూల్ పిల్లల బరువులు, ఎత్తులు ను పరిశీలించి, పిల్లలు పెరుగుదల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయలక్ష్మి , సత్యవతి కనకమహాలక్ష్మి , బి పి సి సోమశేఖర్, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి...!





- **అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్**

**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 11:** పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేలా పాఠశాల సిబ్బంది చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ సూచించారు. బుధవారం మండలంలోని కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర–1 పాఠశాలను సందర్శించి విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల బోధన ఎలా ఉంది పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు సత శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని వారికి ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం బాలికలు పెద్ద మాకవరం బాలికలు, శరబన్నపాలెం బాలుర పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్, తో పాటు పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డెన్లు, పాల్గొన్నారు.

## విశాఖ జాయింట్ కలెక్టర్ విద్యాధరి గాజువాక తహసిల్దార్ కార్యాలయం సందర్శన





**గాజువాక పెన్ పవర్, ఫిబ్రవరి 11:**విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ బుధవారం నాడు గాజువాక తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులను, ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పలు అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు అందుతున్న సేవలు ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను స్వీకరించి తగు చర్యలు ఏ విధంగా తీసుకుంటున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన తగు చర్యలను తీసుకోవడం లో ప్రజలకు సేవలు అందించడంలో పారదర్శకత పాటించాలని ,ప్రజలకు ఇబ్బంది కలగకుండా పలు చర్యలు తీసుకోవాలని నూతన పద్ధతుల ద్వారా ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించి వారి మన్ననలను పొందాలని అన్నారు .గాజువాక పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా కాబట్టి భూ సంబంధిత అంశాలలో దృష్టి పెట్టాలని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రైవేటు వ్యక్తులు చేతిలోకి వెళ్లకుండా కాపాడాలని సూచించారు. భూ సంబంధిత కేసులలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని సంబంధిత అధికారులు ,వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోబడతాదని హెచ్చరించారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అభాగ్యులకు అండగా 'న్యాయ' సేవాధికార సంస్థ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఫిబ్రవరి 11:** ఆశ్రయాల్లో తలదాచుకుంటున్న అభాగ్యులకు, వృద్ధులకు, నిరాశ్రయులకు చట్టపరమైన రక్షణ కల్పించడంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని, ఎవరికైనా ఉచిత న్యాయ సహాయం అవసరమైతే నిర్భయంగా సంప్రదించవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక వసతి గృహాలను సందర్శించారు. కలెక్టరేట్ రోడ్డులోని 'స్త్రీ సదనం'తో పాటు, ద్వారకా నగర్ ఇలిసిపురం నందు గల 'ఖ్యాతి ఫౌండేషన్' సీనియర్ సిటిజన్స్ హోమ్‌ను ఆయన తనిఖీ చేశారు. ఆశ్రమ వాసుల జీవన పరిస్థితులు, వారికి అందుతున్న ఆహారం మౌలిక సదుపాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆశ్రితాశ్రమాల్లో ఉంటున్న వారు తమ కుటుంబ సభ్యులతో మళ్లీ కలవాలని ఆశిస్తే, అందుకు న్యాయ సేవాధికార సంస్థ పూర్తి స్థాయిలో తోడ్పాటు అందిస్తుందని భరోసా ఇచ్చారు. కౌన్సెలింగ్ ద్వారా వారిని కుటుంబాలతో కలిపేందుకు ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. సామాజికంగా, న్యాయపరంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి సంస్థ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కార్యదర్శితో పాటు అడ్వకేట్ జి. ఇందిరా ప్రసాద్, ఎస్. ధనలక్ష్మి, ఆర్. శ్రావణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిర్మూలన అందరి బాధ్యత

**జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎ. సత్యనారాయణ**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఫిబ్రవరి 11 :** బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజులు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మహిళా,శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో కొమరాడ మండలంలోని గుణానపురం, విక్రంపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 550 మంది పిల్లలకు బాల్య వివాహాలు వలన కలిగే నష్టాలు గురించి మరియు బాల్య వివాహము చేసుకోవడం వల్ల ఏం కోల్పోతున్నారు అనే విషయాలు గురించి క్షుణ్ణంగా వివారించినట్లు జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎ. సత్యనారాయణ తెలిపారు. 18 ఏళ్ల లోపు అమ్మాయిలకి, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి పెళ్లి చేసినట్లయితే రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా, అలాగే బాల్య వివాహానికి హాజరైనటువంటి పెళ్లి చేసే పంతులుకు, తల్లిదండ్రులకు, లైటింగ్ సెట్టింగ్ పెట్టిన వాళ్లకి, బ్యాండ్ మేళం తో పాటు పెళ్లికి వచ్చి భోజనాలు చేసే వారికి కూడా ఈ శిక్ష విధించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అయినటువంటి తవిటి నాయుడు పిల్లలకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ గురించి మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధాన ఉపాధ్యాయురాలు మరియు ఇతర అధ్యాపకులు తో పాటు అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఎత్తివేస్తే సహించేది లేదు.... (పౌర సంఘాల నేతలు హెచ్చరిక)



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఫిబ్రవరి 11 :** శ్రీకాకుళం పట్టణానికి రైల్వే స్టేషన్ లేదు సరికదా ఉన్న రిజర్వేషన్ కౌంటర్ ఎత్తేస్తే ఎలా అని శ్రీకాకుళం జిల్లా పౌర సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేసారు. శ్రీకాకుళం పట్టణంతో పాటు జిల్లాలో 8 రూరల్ మండలాలకు పట్టణ ప్రజలకు 1996 నుండి విశిష్ట సేవలు అందిస్తూ ఉన్నటువంటి మున్సిపల్ కార్యాలయంలో ఉన్న రైల్వే రిజర్వేషన్ కౌంటర్ పనివేళల్ని కుధిస్తూ భవిష్యత్తులో కౌంటర్ ను ఎత్తివేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అటువంటి నిర్ణయాలను విరమించుకోవాలని శ్రీకాకుళం జిల్లా పౌర సంఘాల నేతలు హెచ్చరించారు.. దీనికి సంబంధించి బుధవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్ లైన్స్ క్లబ్ మరియు హర్శవల్లి లైన్స్ క్లబ్ . సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ను శ్రీకాకుళం నుంచి తరలించే ప్రయత్నం విరమించుకోవాలని రైల్వే యంత్రాంగాన్ని గట్టిగా నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. కీర్తిశేషులు ఆనాటి కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రం నాయుడు కృషితో ఏర్పాటైన రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ప్రతిరోజూ ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు విపరీతమైన రద్దీతో పని చేస్తోంది కానీ ప్రస్తుతం ఆ రిజర్వేషన్ కౌంటర్ యొక్క పని వేళలు తగ్గించడం, సిబ్బందిని తగ్గించడం చూస్తుంటే విడతల వారీగా రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఎత్తివేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుందని తక్షణమే ఈ ప్రతిపాదన విరమించుకోవాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు.. వసతి కొరత పేరుతో ఈ రిజర్వేషన్ కౌంటర్ ని ఎత్తివేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇది ముమ్మాటికీ తప్పేనని, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరా ప్రసాద్, వావిలపల్లి జగన్నాథ నాయుడు, శాసపు జోగినాయుడు, కెవి రమణలు అన్నారు. శ్రీకాకుళం పట్టణం మీదుగా రైల్వే ట్రాక్ నిర్మించి శ్రీకాకుళం పట్టణంలో రైల్వే స్టేషన్ ని ఏర్పాటు చేయాలని కోరుతున్న తరుణంలో 1996 నుండి ఇక్కడ ఉన్న రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ను కూడా ఎత్తివేయడానికి ప్రయత్నాలు జరగడం చాలా బాధాకరమని ఈ విషయంలో తమ తీవ్ర నిరసనను తెలియజేస్తున్నామన్నారు .

పట్టణంలో ఉన్న రైల్వే రిజర్వేషన్ కౌంటర్ కు పరిసర ప్రాంతాల నుండి అనగా గార.. ఎచ్చెర్ల.. రణస్థలం.. లావేరు.. శ్రీకాకుళం రూరల్.. నరసన్నపేట.. వంటి ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వొచ్చి రిజర్వేషన్లు చేసుకుంటారని దీన్ని దృష్టిలో పెట్టుకొని రైల్వే అధికారులు వెంటనే కౌంటర్ మూతవేత ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు...

ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ బొడ్డేపల్లి ప్రసాదరావు, మెట్ట ధనుంజేయ భట్లు, దువ్వ కృష్ణారావు, తిరుపతి రావు, సుగంధం సంజీవ రావు, హర్షవల్లి లైన్స్ క్లబ్ ప్రతినిధులు పలు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు..

## కొనాపురం పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం




**ఆనంత గిరి పెన్ పవర్ ఫిబ్రవరి 11.** కోనాపురం సర్పంచ్ గుబాయి అప్పలమ్మ అధ్యక్షతన బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ ఆరోగ్య పారిశుధ్య మరియు పోషకాహారం పై సమావేశం నిర్వహించారు ఈ సమావేశం కు ఎయిమ్స్ న్యూ ఢిల్లీ ఏక్విప్ హెచ్ డబ్ల్యు సి ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య పారిశుధ్య మరియు పోసఖ ఆహా కాహర కమిటీ విదివిదానాలు, సభ్యులు ఎన్నిక, విధులకు బాధ్యతలు మరియు ఈ కమిటీ ద్వారా గ్రామ ఆరోగ్య ప్రణాళిక తయారీ దీనిద్వారా గ్రామానికి చేకూరేటటువంటి ఆరోగ్య, పౌష్టికాహర,పారిశుధ్య పరిపుష్టి ని సంపూర్ణంగా చర్చించడం జరిగింది. బొర్రా గ్రామంలో ఉన్నటువంటి విలేజ్ హెల్త్ క్లినిక్ లో అందిస్తున్నటువంటి 12 రకాల వైద్యసేవలు,14 రకాల వైద్య పరీక్షలు,105 రకాల మందులు గురించి సభ్యులకు అవగాహన పరిచారు. దీనితో పాటు గిరిజన ప్రాంతం లో టిబీ వ్యాది తీవ్రత, మందులు వినియోగం, ప్రభుత్వం అందిస్తున్న నగదు ప్రోత్సహకం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసా ఉపాధ్యక్షులు డొంబు, మధు సోమేల రఘు, మాజీ వార్డు సభ్యులు అప్పలరాజు స్వాభి, సూపర్ సర్పంచ్ రఘునాథ్,మాజీ ఉప సర్పంచ్ శెట్టి జగన్నాధం, తెదేపా పంచాయతీ అధ్యక్షులు ఎల్ బి గెన్ను బాబు, బొర్రా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్య స్వరూప,హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా సిసి కెమెరాలు ఏర్పాటు.....



**నాతవరం,పెన్ పవర్ (ఫిబ్రవరి 11):** మండలంలో గల గునుపూడి గ్రామంలో బుధవారం పసగడుగుల నాగేశ్వరరావు,కొరుప్రోలు ప్రసాద్,ఆర్థిక సహకారంతో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ఆదేశాల మేరకు,ప్రజల శ్రేయస్సు కొరకు దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గునుపూడి గ్రామంలో గల శ్రీ పరదేశమ్మ తల్లి ఆలయంలో లోపల,వెలుపల అన్ని రోడ్లు కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలును నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు సహకారం మేరకు నైట్ విజన్ హై క్వాలిటీ, నెంబర్ ప్లేట్లు కూడా రాత్రులు రీడ్ చేసే విధంగా సీసీ కెమెరాలు,ఎల్ వి ఆర్ ను, హార్డ్ డిస్క్ ను అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ సుర్ల స్వామినాయుడు, నాతవరం మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి,గ్రామ ప్రజలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి చుక్కనీ ప్రకృతి ఆధారిత పంటల కోసం వినియోగిద్దాం

- భవిష్యత్తు తరాల కోసం విత్తన గ్రామాలను అభివృద్ధి చేద్దాం
- జల వనరులు కోసం శ్రమదానం చేస్తున్న ఆదివాసీలు
- మన జీవవైవిధ్యాన్ని మనమే కాపాడుకుందాం
- డాక్టర్ శశిప్రభ, సిఇఒ, సిఫా ట్రస్ట్



**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 11 :**ప్రతి నీటి చుక్కనీ ప్రకృతి ఆధారిత పంటల కోసం వినియోగిద్దాం అని సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా

చింతపల్లి మండలం నూతిబంద గ్రామంలో బుధవారం ఉదయం ఆమె గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జల వనరులు కోసం శ్రమదానం చేస్తున్న ఆదివాసీలను అభినందించారు. గ్రామస్తులు అందరూ శ్రమదానం చేసి చెక్ డ్యాం లు నిర్మించడం అభినందనీయం అన్నారు. అలాగే ప్రతి పొలం లో అయిదు శాతం భూమి లో గొయ్యి తవ్వి నీరు నిలబెట్టి భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. అలా చేసిన వారికి చేప పిల్లలను ఇస్తామన్నారు. ఇదే రీతిలో అందరూ భవిష్యత్తు తరాల కోసం విత్తన గ్రామాలను అభివృద్ధి చేద్దాం అని పిలుపునిచ్చారు. మన దేశీయ విత్తనాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు

గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చెయ్యాలి అని వివరించారు. నిర్మించిన చెక్ డ్యాం లు ఆధారంగా వచ్చే నీటిని వినియోగించి సంవత్సరం పొడవునా పంటలు పండించడం అవసరం అని పేర్కొన్నారు. లాభాలు వచ్చే విధంగా దేశీయ విత్తనాల ద్వారా పంటలు పండించడం వల్ల ఆదాయం పెరుగుతుంది అని వివరించారు. మన జీవవైవిధ్యాన్ని మనమే కాపాడుకుందాం అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఫా ట్రస్ట్ ప్రతినిధులు త్రిమూర్తులు, జూన్ బాబు, నూతిబంద గ్రామస్తులు పాల్గొని మాట్లాడారు

## వేలల్లో బకాయిలు.. వెయ్యి కూడా వసూలు చేయలేని దైన్యం!



- ఐటీడీఏ ఆదాయానికి అధికారులే గండి
- పత్రికల ఎఫెక్ట్‌తో కదిలిన యంత్రాంగం బకాయిదారులకు నోటీసులు జారీ.
- షాపింగ్ కాంప్లెక్స్ దారులకు నోటీసులు జారీ చేసిన ఐటీడీఏ అధికారులు.

**పాడేరు, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** హుకుంపేట మండల కేంద్రంలోని ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్‌లో అద్దె వసూళ్ల వ్యవహారం అధికారుల నిర్లక్ష్యంతో అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తూ ఆదాయాన్ని పెంచాల్సిన బాధ్యత కలిగిన అధికారులు కనీస పర్యవేక్షణ చేయకపోవడంతో వేలల్లో బకాయిలు పేరుకుపోయాయి. నెలల తరబడి అద్దెలు చెల్లించని దుకాణదారుల నుంచి కనీసం వెయ్యి రూపాయలు కూడా వసూలు చేయలేని దుస్థితి నెలకొనడం స్థానికంగా తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. షాపింగ్ కాంప్లెక్స్‌లో వ్యాపారం నిర్వహిస్తున్న పలువురు అద్దెదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బకాయిలను పెంచుకుంటున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై గిరిజన ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్లక్ష్యం వెనుక అంతరార్థం ఏమిటన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

ఈ నేపథ్యంలో పత్రికల్లో ఘాటైన కథనాలు ప్రచురితమవడంతో ఐటీడీఏ యంత్రాంగం ఎట్టకేలకు స్పందించింది. ఉన్నతాధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో బకాయిల వసూళ్లపై చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈ నెల 10వ తేదీన బకాయిదారులందరికీ అధికారిక నోటీసులు జారీ చేశారు. 15 రోజుల లోపు బకాయిలను పూర్తిగా చెల్లించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అయితే కేవలం నోటీసులు జారీ చేయడమే కాకుండా, మొండి బకాయిలను కఠినంగా వసూలు చేసి ప్రభుత్వ ధనాన్ని కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకపై ఐటీడీఏ అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరిస్తారా? లేక మళ్లీ కాలయాపనకే పరిమితమవుతారా? అన్నది చూడాల్సి ఉంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, ఆదాయ వృద్ధిపై అధికారుల వైఖరిపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది.

## శ్రీ శ్రీ శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవం.






**పాడేరు, పెన్ పవర్,ఫిబ్రవరి 11:** 2026న అల్లూరి జిల్లా, హుకుంపేట మండలం, మఠం గ్రామపంచాయతీ మత్స్య గుండంలో శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం

శ్రీ శ్రీ శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని,జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా అధికారులతో, ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించిన ఇన్చార్జి ఆర్డీవో, స్పెషల్ డిబేట్ కలెక్టర్ ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆర్ వి వి ఎస్ అభిషేక్, డిఎల్పిఓ పి ఎస్ కుమార్ ఆధ్వర్యంలో పాడేరు ఆర్డిఒ కార్యలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఫిబ్రవర 14, 2026 నుండి ఫిబ్రవరి 16, 2026 వరకు మూడు రోజుల పాటు వైభవంగా జరగనున్నాయి.

14.02.2026: ఉత్సవాల ప్రారంభం, ప్రత్యేక పూజలు, అంకురార్పణం, ఉదయం 8. 00 గంటల నుండి మాన్యాస పూర్వక రుద్రాభిషేకం పూజలు,స్వామి వారికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, 15 వ తేదీన అర్ధరాత్రి లింగోద్భవ కాల పూజలు, ఉదయం 6.00 గంటల నుండి ఆది దంపతులైన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, సాయంత్రం 3.00గంటలకు నుండి ఉత్సవ మూర్తుల ఊరేగింపు,

16 తేదీన స్వామి వారి విశేష పూజలు మరియు అభిషేకలు జరుగును. ఈ మూడు రోజులు

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ మరియు యంత్రాంగం పగడ్బందీ ఏర్పాట్లను చేసామన్నారు. భక్తుల దర్శనార్థం భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి, సాధారణ, ప్రత్యేక దర్శనలకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు.

మౌలిక వసతులు స్వచ్ఛమైన త్రాగునీరు, తాత్కాలిక షెడ్లు మరియు విశ్రాంతి గదుల ఏర్పాటు,ఆరోగ్యం, భద్రత, అత్యవసర వైద్య శిబిరలు, సిసిటివి కెమెరాలతో నిరంతర నిఘా ఉండే విధంగా చూడాలన్నారు.

భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక భక్తుల కొరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని పాడేరు ఆర్టీసీ డిఎంఓ వారికి ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా షాపులతో భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

శివనామ స్మరణతో మారుమోగే ఈ మహోత్సవానికి భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరు కుంటున్న భక్తులకు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులకు ఏర్పాట్లపై

పలు సూచనలు చేశారు. ఎటువంటి ఆవంచనియ సంఘటనలు జరగకుండా పోలీస్, మండల తాసిల్దార్, ఎంపీడీవో అధికారులకు సూచించారు. అనంతరం మత్స గుండం శివరాత్రి ఏర్పాట్లును పరిశీలించిన ఇన్చార్జి రెవెన్యూ అధికారి.

ఈ సమాజంలో రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్ గిరిజన సంక్షేమ, వైద్య ఆరోగ్య, విద్యుత్, ఇరిగేషన్, నీటి సరఫరా ఆర్టీసీ అగ్నిమాపక శాఖలు, మఠం గ్రామ సర్పంచ్, కమిటీ సభ్యులు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## 24 కిలోల గంజాయి పట్టివేత, నలుగురు అరెస్ట్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఫిబ్రవరి 11:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఒడిషా రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తులు వేరు వేరుగా పిబ్రవరి 10వ తేదీన గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా మడపం టోల్ ప్లాజా వద్ద పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి 24 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. పట్టుబడిన వారిలో ఉత్తర ప్రదేశ్ తాండ గ్రామం, బాగాపట్టు బ్లాక్,కు చెందిన అసిఫ్ ఖాన్ (34), మరియు అధిల్ ఖాన్ లతోపాటు ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా బీమానాపూర్ కు చెందిన సాగర్ పహాన్ (27),

గజపతి జిల్లా బీమానాపూర్ కు చెందిన ఈసాకో రైతా (52)లను అరెస్టు చేసి వారిపై ఎన్‌డీపీఎస్ కేసులు (క్రైం నం. 27/26, 28/26) నమోదు చేసామని వారిని కోర్టులో హాజతపరచనున్నామని పోలీసులు తెలిపారు.

## జర్నలిస్టుల ఆరోగ్యానికి కలెక్టర్ చొరవ

- ఉచిత వైద్య పరీక్షల ప్రత్యేక కార్యక్రమం ప్రారంభం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 11 :**జిల్లాలో జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హారేంధిర ప్రసాద్ ప్రత్యేక చొరవ చూపారు. ఆయన ఆదేశాల మేరకు జర్నలిస్టుల కోసం ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమాన్ని ప్రారం భించారు. డాల్ఫిన్ డయాగ్నోస్టిక్ సెంటర్ సహ కారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం బుధ వారం ప్రారంభమైంది.

ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ 25 మంది జర్నలిస్టులకు వివిధ రకాల వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నారు. నిర్వ హించిన వైద్య పరీక్షల నివేదికల ఆధారంగా అవసరమైన అదనపు మెడికల్ చెకప్‌ను కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) వైద్యుల పర్యవేక్షణ లో చేపడుతున్నారు.తొలి రోజే 25 మంది జర్నలిస్టులు ఈ వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు. వారికి కేజీహెచ్‌లోని రూమ్ నెం. 10లో వైద్యుల పర్యవేక్షణలో మెడికల్ చెకప్ నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పా ట్లు చేశారు. మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు వైద్యులు అం దుబాటులో ఉంటారని తెలిపారు.

జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి జర్నలిస్ట్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

## సైన్స్ కళాశాల రీసెర్చ్ స్కాలర్స్ హాస్టళ్ల చీఫ్ వార్డెన్‌గా

ఆచార్య వి. సిద్ధయ్య నియామకం




**ఎ.. యు, పెన్ పవర్, ఫిబ్రవరి 11:**ఆంధ్ర విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల హాస్ట ల్‌తో పాటు రీసెర్చ్ స్కాలర్స్ హాస్టళ్లకు చీఫ్ వార్డె న్‌గా కెమిస్ట్రీ విభాగానికి చెందిన ఆచార్యులు వి. సిద్ధయ్య నియమితులయ్యారు. ఈ సంద ర్భంగా ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ చేతుల మీదుగా ఆచార్య వి. సిద్ధయ్య నియా మక ఉత్తర్వులను స్వీకరించారు.విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టా లని ఉపకులపతి సూచించారు. హాస్టల్ సిబ్బం దితో సమన్వయం చేస్తూ హాస్టళ్లను ఆదర్శవం తంగా తీర్చిదిద్దాలని ఆయన ఆచార్య సిద్ధయ్య కు సూచించారు.


ఈ సందర్భంగా ఏయూ అధికారులు మరియు పలువురు ఆచార్యులు ఆచార్య వి. సిద్ధయ్యను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పిల్లల ప్రాణాలకు భరోసా

- ఏఎంసీ 1966 బ్యాచ్ సేవా స్ఫూర్తి
- కేజీహెచ్ కు ఆధునిక శ్వాస సహాయక యంత్రాలు
- ఏఎంసీ 1966 బ్యాచ్ సేవా స్ఫూర్తి
- రూ 48 లక్షల విలువైన అత్యాధుని క శ్వాస సహాయక యంత్రాల అందజేత



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 11 :**ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా ఆంధ్ర మెడికల్ కాలేజ్ 1966 బ్యాచ్ పూర్వ విద్యార్థులు (అలుమ్నీ) గొప్ప సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆంధ్ర మెడికల్ కాలేజ్ అలుమ్నీ సంఘం ఏఎంసీఏఎన్ఏ మరి యు ఏఎంసీ 1966 బ్యాచ్ ఆధ్వర్యంలో, కింగ్ జార్జ్ ఆసుపత్రి పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు సుమారు రూ.48 లక్షల విలువైన ఆరు అత్యాధునిక మాక్వెట్ శ్వాస సహాయ క యంత్రాలను విరాళంగా అందజేశారు.
ఈ శ్వాస సహాయక యంత్రాలను ఏఎంసీ 1966 బ్యాచ్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డా. నాగుల సీతారామయ్య మరియు డా. జి. గురుప్రసాద్ అధికారికంగా అందజేశారు. ఈ యంత్రాలు తేమ నియంత్రణ వ్యవస్థలతో పాటు ఆధునిక శ్వాసక్రియ మద్దతు సౌకర్యాలు కలిగి ఉండటంతో, అత్యవసర స్థితిలో ఉన్న శిశువులు మరియు చిన్నారులకు మెరుగైన వైద్య సహాయం అందించడంలో కీలకంగా నిలవనున్నాయి. వీటి ద్వారా చికిత్స నాణ్యత పెరిగి, పిల్లల ఆరోగ్యంపై ఉన్న అనారోగ్య భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని వైద్యులు తెలిపారు. ఈ విరాళ కార్యక్రమాన్ని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ అధికారికంగా ప్రారంభించి, శ్వాస సహాయక యంత్రాలను పీడియాట్రిక్ ఐసీయూ విభాగానికి అప్పగించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య సంస్థల అభివృద్ధిలో అలుమ్నీ భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొంటూ, ఏఎంసీ 1966 బ్యాచ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఉపకులపతి, మాజీ వైద్య విద్యా సంచాలకులు డా. టి. రవి రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే ప్రముఖ వైద్యులు డా. పి.వి. సుధాకర్, డా. టి. రాధ, డా. పెదవీరాజు, డా. వి.వి.జి. మోహన్ తది తరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. బి. ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, ఈ ఆధునిక శ్వాస సహాయక యంత్రాల చేరికతో పిల్లల అత్యవసర వైద్య సేవలు మరింత బలపడతా యని, రోగుల చికిత్సతో పాటు వైద్య విద్యార్థుల శిక్షణకు కూడా ఇవి ఎంతో ఉపయోగపడతా యని తెలిపారు.
ఈ సందర్భంగా కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా. ఐ. వాణి మాట్లాడుతూ, ఏఎంసీ 1966 బ్యాచ్ సభ్యులు మరియు ఏఎంసీఏఎన్ ఏ ప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రికి అందించిన సహకారం అభినందనీయమని పేర్కొంటూ, పీడియాట్రిక్స్ విభాగం తరఫున హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలిపారు.






## విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

- ఫీజ్ రీయింబర్స్మెంట్‌కు రూ 1200 కోట్లు మంజూరు







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 11:**రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్న ఫీజ్ రీయింబర్స్మెంట్ బకా యిల విడుదలకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బకాయిల పరిష్కారానికి రూ.1200 కోట్లను మంజూరు చేయడంతో విద్యార్థులు, వారి కుటుంబాలకు భారీ ఊరట లభించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని టి ఎన్ ఎస్ ఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు రతన్ కాంత్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో అనేక మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని చదువును కొనసాగించడంలో తీవ్ర సమస్యల ను ఎదుర్కొన్నారని ఆయన తెలిపారు. తాజా నిర్ణయంతో ఆ పరిస్థితి మారి, విద్యార్థుల్లో కొత్త ఆశలు చిగురించాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థుల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి, బకాయిల విడుదలకు చర్యలు చేపట్టిందని రతన్ కాంత్ వివరించారు. మంజూరైన మొత్తాన్ని నేరుగా కళాశాల యాజమాన్యాల ఖాతాల్లో జమ చేయడం ద్వారా పారదర్శకత పెరగడమే కాకుండా, విద్యార్థులపై ఉన్న ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని ఆయన అన్నారు.
ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలకు కృషి చేసిన మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి విద్యార్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం విద్యార్థు ల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, రాష్ట్ర విద్యా వ్యవస్థను మరింత బలో పేతం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రతన్ కాంత్ పేర్కొన్నారు.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 11 పెన్ పవర్.** శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా వెంకటపాలెం లో దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు) విగ్రహానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యుతో పాటు ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. అనంతరం వెలగపూడిలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. బడ్జెట్ సమావేశాల ద్వారా రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం,ఆర్థిక ప్రగతి దిశగా కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఏఎంసీ 1966 అలుమ్నీ నుండి పీడియాట్రిక్ ఐసీయూ కు 48 లక్షల విలువైన ఆధునిక మాక్వెట్ వెంటిలేటర్ల విరాళం



**, పెన్ పవర్, ఫిబ్రవరి 11** విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కాలేజ్ (ూవీజ) అలుమ్నీ సంఘం ూవీజూచీూ మరియు ఏఎంసీ 1966 బ్యాచ్ తరఫున పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ూ×జఖ), కింగ్ జార్జ్ హాస్పిటల్ (ఖ+ఎ), ఆంధ్ర మెడికల్ కాలేజ్‌కు సుమారు ₹48 లక్షల విలువైన ఆరు ఆధునిక మాక్వెట్ వెంటిలేటర్లను విరాళంగా అందజేశారు.
ఈ విరాళాన్ని ఏఎంసీ 1966 బ్యాచ్‌కు చెందిన ప్రముఖ అలుమ్నీ సభ్యులు డా. నాగుల సీతారామయ్య గారు మరియు డా. జి. గురుప్రసాద్ గారు అందజేశారు. ఈ అత్యాధునిక వెంటిలేటర్లు హ్యూమిడిఫయర్ వ్యవస్థలతో, ఆధునిక శ్వాసక్రియ మద్దతు సౌకర్యాలతో కూడి ఉండి, అత్యవసర స్థితిలో ఉన్న శిశువులు మరియు పిల్లలకు మెరుగైన శ్వాస మద్దతు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీంతో చికిత్స నాణ్యత పెరిగి, అనారోగ్య భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.
ఈ యంత్రాలను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గారు అధికారికంగా ప్రారంభించి పీడియాట్రిక్ ఐసీయూ విభాగానికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు అలుమ్నీ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రభుత్వ వైద్యసంస్థలను బలోపేతం చేయడంలో అలుమ్నీ భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి మాజీ వైస్ చాన్సలర్, మాజీ డీఎంఈ డా. టి. రవి రాజు గారు హాజరయ్యారు. అలాగే వైద్యరంగంలోని ప్రముఖులు డా. పి.వి. సుధాకర్ గారు, లిలిడా. టి. రాధ గారు, లిలిడా. పెదవీరాజు గారు, లిలిడా. వి.వి.జి. మోహన్ గారు తదితరులు పాల్గొన్నారు.
పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. బి. ఎస్. చక్రవర్తి గారు మాట్లాడుతూ, ఈ ఆధునిక వెంటిలేటర్ల చేరికతో పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ సేవలు మరింత బలపడతాయని, రోగులకు మెరుగైన చికిత్సతో పాటు విద్యార్థుల శిక్షణకు కూడా ఉపయోగకరమని తెలిపారు.
ఏఎంసీ 1966 అలుమ్నీ సభ్యులకు, ూవీజూచీూ ప్రతినిధులకు, జిల్లా పరిపాలనకు మరియు సంస్థ నాయకత్వానికి పీడియాట్రిక్స్ విభాగం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.
ఈ సంధర్భంగా కె జి హెచ్ సూపరింటెండెంట్ డా. ఐ. వాణి, ూవీజూచీూ ప్రతినిధులకు మరియు మరియు ఏఎంసీ 1966 బ్యాచ్ వారికి ధన్యవాదములు తెలిపారు.
డా. ఐ. వాణి గారు
సూపరింటెండెంట్
కింగ్ జార్జ్ హాస్పిటల్, విశాఖపట్నం

## ఏయూలో ఉత్సాహంగా రక్తదాన శిబిరం






### యువత రక్తదానాన్ని అలవాటుగా మార్చుకోవాలి: ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్

**ఏ. యు. పెన్ పవర్, ఫిబ్రవరి 11:**ఆపద సమయంలో విలువైన ప్రాణాలను కాపాడేది రక్తదానమేనని ఆంధ్ర విశ్వవిద్యా లయం ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం సౌత్ క్యాంపస్‌లోని వైద్య కేం ద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో రక్త కొరతను నివారించేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత ఆరో గ్యవంతమైన జీవనశైలిని పాటిస్తూ, రక్తదానా న్ని సామాజిక బాధ్యతగా భావించి క్రమం తప్ప కుండా చేయాలని సూచించారు. రక్తదానం ద్వా రా మరొకరి ప్రాణాన్ని రక్షించే అవకాశం లభి స్తుందని చెప్పారు. హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్, విశాఖపట్నం బ్లడ్ డోనర్స్ క్లబ్ సౌజన్యంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు ఏయూ వైద్యాధికారి డాక్టర్ జి.ఏ.వి. రామేశ్వర్ తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏయూ హెల్త్ కమిటీ చైర్మన్ ఆచార్య జి.వి.ఎస్. శర్మ, రోటరీ క్లబ్ చైర్మన్ కె.వి. శ్రీనివాస్, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండే షన్ చైర్మన్ రాజకుమారి, ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య సింహాచలం, ఆచార్య జి. సుభాషిణి దేవి, డిప్యూటీ రిజిస్ట్రార్ సాంబ మూర్తి, రక్తదాత పిళ్లా రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.
ఏయూ ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయ డంతో శిబిరం విజయవంతంగా ముగిసింది.

## ఏ.యు.బాలికల హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా ఆచార్య ఆశాలత బాధ్యతలు

**ఏ. యు., పెన్ పవర్, ఫిబ్రవరి 11 :**ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల పరిధిలోని మహారాణిపేట బాలికల హాస్టల్‌కు చీఫ్ వార్డెన్‌గా ఎకనామిక్స్ విభాగానికి చెందిన ఆచార్యులు డి. ఆశాలత నియమితు లయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ సోమవారం ఆమెకు అందజేశారు.
ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు పరిశుభ్ర మైన వసతి, ఆరోగ్యకరమైన ఆహారం అందేలా నిరంతర పర్యవేక్షణతో బాధ్యతాయుతంగా పని చేయాలని ఆచార్య ఆశాలతకు సూచించా రు. విద్యార్థినుల భద్రత, శ్రేయస్సే ప్రధాన లక్ష్యం గా ముందుకు సాగాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశా ల ప్రిన్సిపాల్ ఆచార్య జాలాది రవి పాల్గొన్నారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు సహా పలువురు ఆచా ర్యులు ఆచార్య ఆశాలతను అభినందించి, ఆమెకు శు భాకాంక్షలు తెలియజేశారు.




## సుమిత్ర మరణానికి కారకులైన బాద్యులను కఠినంగా శిక్షించాలి

- టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 11.** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, బరడ పంచాయతీ ఆడార్లడి ముక్కిపుట్టు గ్రామనికి చెందిన వనుగు త్రినాధ్ కుమార్తె వనుగు సుమిత్ర మరణానికి కారకులైన వారికి కఠినంగా శిక్షించాలని టిడిపి డివిజన్ నాయకులు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం.. వనుగు సుమిత్ర ఇంటి వారికీ తెలియకుండా బయటికి రావటం జరిగిందని, ఇటీవల మాకవరం గ్రామం శివారు దుడుమకు వెళ్లే దారిలో తీవ్ర గాయలతో ఆపస్మరక స్థితిలో పడి మరణించిందన్నారు. అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా తిరిగి వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని గాంధీ చెప్పిన మాటలకు విలువ లేకుండా చేస్తున్నారన్నారు. సుమిత్ర మరణానికి కారకులైన వారికి కఠినంగా శిక్షించాలని సర్పంచ్ పాండురంగ స్వామి డిమాండ్ చేశారు.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి గారు..

**పెన్ పవర్, ఫిబ్రవరి 11** బుధవారం నాడు శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా వెంకటపాలెం లో దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు) గారి విగ్రహానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులతో పాటు ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి తోయక జగదీశ్వరి గారు పాల్గొన్నారు. అనంతరం వెలగపూడిలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారు ప్రసంగించారు. బడ్జెట్ సమావేశాల ద్వారా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆర్థిక ప్రగతి దిశగా కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నా భర్తను బెదిరించడం ఎంతవరకు సమన్వయం.

- సర్పంచ్ భర్తను తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు మోజోరు తేజవతి,మాస్ హెచ్చరిక.
- దుడ్డుఖల్లు సర్పంచ్ నిమ్మక నీలావతి.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 11 పెన్ పవర్.** బిరుపాడు కూడలివద్ద నూతనంగా ప్రారంభించిన మద్యం దుకాణం పై వివాదంసర్పంచ్ భర్త నిమ్మక సింహాచలం పై టిడిపి నాయకురాలు హెచ్చరిక,గుమ్మలక్ష్మీపురం మండలం దుడ్డుఖల్లు పంచాయతీ పరిధిలోని బిరుపాడు సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైన్ షాపును వెంటనే తొలగించాలని స్థానిక సర్పంచ్ నిమ్మక నీలావతి,మరియు గ్రామ ప్రజలు,విద్యార్థి సంఘాలు, తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బుధవారం నాడు పత్రిక విలేకరులతో సర్పంచ్ నీలావతి మాట్లాడుతూ,పాఠశాలలు,గ్రామ నివాస ప్రాంతాలు అలాగే వ్యవసాయ భూములు ఉన్నా ప్రాంతంలో ఎలా మద్యం దుకాణాలు నడుపుతారని,మహిళలు ఒంటరిగా వెళ్లేందుకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది సమీపంలో మద్యం దుకాణం ఉండడం అనుచితమని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల తరఫున నా భర్త నిమ్మక సింహాచలం ముందుకు వచ్చి వైన్ షాపును తరలించాలంటూ డిమాండ్ చేయగా. మా డిమాండ్స్ కు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు మోజూరు తేజావతి స్పందిస్తూ,ఆ వైన్ షాపు అక్కడే కొనసాగాల్సిందేనని,లేకపోతే సహించబోమని నా భర్త సింహాచలం కు మాస్ వార్నింగ్ ఇచ్చారు,ఇది ఎంతవరకు సమన్వయమని సర్పంచ్ నీలావతి ఆమెకు ప్రశ్నించారు. ఈ ఘటనతో దుడ్డుఖల్లు పంచాయితీ లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోగల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, .

# కూటమి ప్రభుత్వ పాలనలో విసిగిపోయిన ప్రజలు





## 15 వ వార్డ్ లో మాజీ ఎంపీ మార్గాని భరత్ పర్యటన

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 11**చంద్రబాబు నాయుడు మాటల మాంత్రికుడు మోసపూరిత హామీలతో ప్రజలను ఏమార్చి గద్దెనెక్కారని
పదవిలోకి వచ్చిన తర్వాత అన్ని హామీలను మర్చిపోయి ప్రజలను మోసం చేసి నిరంకుశ పాలన కొనసాగిస్తురని మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. స్తానిక 15 వ వార్డులో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ బుధవారం పర్యటించారు.
నగర నియోజకవర్గ ఎమ్మెల్యే రెల్లి కులస్తులు చేసే పనులలో కూడా కమిషన్లు తీసుకుంటున్నాడని ఆరోపించారు. ఈ వార్డు వైయస్సార్సీపీకి కంచుకోట రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో ఇక్కడ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.
ఇప్పటి ప్రభుత్వం కనీస అవసరాలు కూడా పట్టించుకోకుండా కేవలం మామూళ్ల మత్తులో ప్రజా సమస్యలను విస్మరించి పరిపాలన కొనసాగివి స్తురన్నారు.వార్డు కమిటీలను, ఐదు పోలింగ్ బూతులకు 10 మంది చొప్పున తన సొంత ఖర్చులతో జగనన్న భీమా అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నానని భరత్ తెలిపారు.
ఈ వార్డులో శ్రీనివాస్ నేతృత్వంలో ముత్యాల వీర వెంకట అప్పారావు సారధ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందించారు. సిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ విభాగం అధ్యక్షులైన మద్య అప్పారావు సారధ్యంలో మునిసిపల్ విభాగం అనుబంధ కమిటీని భరత్ ప్రకటించారు. కమిటీలు సభ్యులైన వారు పార్టీ కోసం క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# బీసీ సింహగర్జనను జయప్రదం చెయ్యాలి

## -బీసీ సింహగర్జన గోడ పత్రిక ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 11:**ఈనెల 22న విజయవాడలో స్థానిక నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా పూలే , అంబెద్కర్ ప్రాంగణంలో భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ సింహగర్జనను జయప్రదం చెయ్యాలని భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ నాయకులు పలువురు పేర్కొన్నారు. బుధవారం స్థానిక గోదావరి గట్టున గల జ్యోతిరావుపూలే కాంస్య విగ్రహం వద్ద భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ నగర కన్వీనర్ వనుము శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ సింహగర్జన గోడ పత్రిక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యులు అత్తిలి రాజు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పిలుపు మేరకు ఈనెల 22న విజయవాడ కేంద్రంగా మంగళగిరిలో స్థానిక నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా పూలే అంబెద్కర్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బీసీ సింహగర్జనను బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు హాజరై జయప్రదం చెయ్యాలన్నారు. రాజకీయ ప్రదర్శగా కాకుండా చట్ట, శాశన సభల్లో, పార్లమెంట్లో లో కూడా బీసీల బల ప్రదర్శన నినాదంతో ముందుకు సాగుతున్నామన్నారు. బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న టీడీపీ, వైసీపీ పార్టీలకు ఈ సింహగర్జన మూడవ ప్రత్యాన్మయ పార్టీగా రాష్ట్రంలో నిలుస్తుందన్నారు. . బీసీవై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబరు తొర్లపాటి సీతల్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు అవగాహన బల ప్రదర్శనకు తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలన్నారు. బీసీవై పార్టీ రాష్ట్ర మహిళా కో-కన్వీనర్ ఆర్ నాగేశ్వరి శ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కుల సంఘాలు, బహుజన పార్టీల ప్రజలు హాజరుకావాలన్నారు. ఈ సింహగర్జనలో బీసీలకు రక్షణ చట్టాలు కల్పించు కోవడం, బీసీ కుల గణన కచ్చితంగా జరగాలని, బీసీల కులగణన ప్రకారం చట్ట సభల్లోను, సామాజిక, ఆర్థికంగా బీసీలకు 44శాతం రిజర్వేషన్ కావాలనే నినాదంతో ముందుకు వెళ్ళుతున్నామన్నారు. బీసీవై పార్టీ రాష్ట్ర కన్వీనర్ మారిశెట్టి సూరిబాబు మాట్లాడుతూ ఆదిపత్య కులాలు బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారేతప్ప బీసీలకు న్యాయం చేసిన దాఖలాలు లేవన్నారు. బిసివై పార్టీ నగర కన్వీనర్ వనుము శ్రీనివాస్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న సింహగర్జనకు ప్రజలందరూ స్వచ్ఛందంగా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో. తూర్పుగోదావరి జిల్లా యూత్ కన్వీనర్ నీలపాల సాయి మణికంఠ, యాత్ర కో-కన్వీనర్ జె. లక్షణ్, గోపాలపురం నియోజకవర్గ కన్వీనర్ నాచు ప్రభాకర్, నిడదవోలు కో-కన్వీనర్ రాచూరి వందు, ఉండ్రాజవరం మండల కో-కన్వీనర్ తాళం రాకేష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, మైనార్టీ నాయకులు షేక్ సుభాని పరామర్శించిన వడ్డీ రఘురామ్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 11.**తాడేపల్లిగూడెం పట్టణ 9వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, మైనార్టీ నాయకులు షేక్ సుభాని గత కొద్దికాలంగా అనారోగ్యం కారణంగా ఇబ్బంది పడుచున్నారు. విషయం తెలుసుకొన్న తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వడ్డి రఘురామ్ నాయుడు వారి నివాసానికి వెళ్లి సుభాని న కలిసి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. సుభాని కుటుంబానికి 10000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందచేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లారీ డి వ్యక్తి మృతి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 11;** లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బుధవారం తాటి యాకుల గూడెం గ్రామంలో కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద అశ్వరావుపేట నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళుతున్న లారీ అదుపుతప్పి జీలుగుమిల్లి నుండి అశ్వరావుపేట వెళుతున్న నరాల శెట్టి నాగేశ్వరరావు( 52) ద్విచక్ర వాహనం లారీ ఈడ్చుకుంటూ వెళ్లి కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టింది. మృతుడు కొద్దిసేపు కొన ఊపిరితో కొట్టుమిట్టాడాడు. లారీ కింద ఉన్న వ్యక్తిని బయటకు తీయడానికి పోలీసులు, స్థానికులు తీవ్ర ప్రయత్నం చేశారు. జీలుగుమిల్లి ఎస్ఐ వి క్రాంతి కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# 31 వ వార్డు వైయస్సార్ నూతన కమిటీ నియామకం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 11** స్థానిక అన్నపూర్ణం పేట మాజీ కార్పొరేటర్ మజ్జి నూకరత్నం ఆధ్వర్యంలో 31 వ వార్డు వైయస్సార్ పార్టీ నూతన కమిటీ నియామకం బుధవారం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు అయిన డాక్టర్ లంక సత్యనారాయణ , మజ్జి అప్పారావు, నల్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీకి ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని జగన్మోహన్ రెడ్డి మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ గారు ఆధ్వర్యంలో రాజమండ్రిలో వైయస్సార్ పార్టీ పటిష్టంగా నిర్మాణం అవుతుందని అన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. నూతనంగా 31 వ వార్డు ప్రెసిడెంట్ గా నియమకమైన పల్లేడ శంకర్ , వైస్ ప్రెసిడెంట్ షేక్ బాబు, ఒలంపర్తి ప్రసాద్ ని జనరల్ సెక్రటరీలుగా కేసిన్ శెట్టి దిలీప్ నల్ల గోపికృష్ణ, మజ్జి రామకుమారి సెక్రటరీలుగా రాంబాబు కోటేశ్వరరావు ముచ్చకర్ల రమ్య, వై లక్ష్మి ,గేదెల రామ్మూర్తి , కార్యవర్గ సభ్యులుగా సత్తిబాబు పి సత్తిబాబు కోరుకొండ శివ సయ్యద్ కరీం లీలా రాజు , అరుణ్ ని యమించారు నూతన కమిటీగా నియమించారు. వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పార్టీని ప్రజలలోకి తీసుకెళ్లాలని పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని మజ్జి నూకరత్నం లంక సత్యనారాయణ నల్ల రామాంజనేయులు మజ్జి అప్పారావు కోరారు. ఈ సందర్భంగా నియమితులైన నూతన కమిటీ సభ్యులు కూడా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతామని ప్రమాణం చేశారు.

# 100 మందితో కలిసి ద్వారకా తిరుమల పాదయాత్ర లో పాల్గొన్న:మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్,






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 11**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ..
గొర్రెల శ్రీధర్, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టిన సందర్భములో వారి మీద పెట్టిన అక్రమ కేసు నుంచి బయట పడాలని.. అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని ముఖ్యంగా తాడేపల్లిగూడెం నుంచి అభ్యర్థి శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు రికార్డు మెజారిటీ తో గెలవాలని ద్వారక తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని కోరుకోవడం అన్ని దిగ్విజయంగా జరగడంతో.. ఈరోజు తాడేపల్లిగూడెం పట్టణం శ్రీ విశ్వ దుర్గేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద నుండి మహిళా భక్తులు, గొర్రెల శ్రీధర్ యువసేన సభ్యులు సుమారు 100 మందితో కలిసి 60 కిలోమీటర్ల ద్వారకా తిరుమల పాదయాత్ర గా వెళ్ళుతున్న సందర్భంగా.వారికి సంఘీభావంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి,పట్నాల రాంపండు,కొల్లి రమావతి, ఎరుబండి సతీష్, కళ్యాణం రామచంద్రరావు, లింగపల్లి స్వాతి, దాట్ల జగన్నాథ రాజు,మునగపాటి పరుశురాం, ముత్యాల శ్రీనివాస్, పసుమర్తి రామ లక్ష్మణ్, బేతిరెడ్డి ఉదయ వెంకట భాస్కరరెడ్డి, శ్రీధర్ వెంట పాదయాత్రలో పాల్గొన్నారు

## కాపు నేత, మాజీ మంత్రి అంబటి, బి సి మంత్రి జోగి లపై దాడి అమానుషం

**కందుకూరి విద్యాసంస్థల స్థలాలు కబ్జా యత్నాలు విరమించుకోవాలి**

**వైఎస్ఆర్సిపి యువజన విభాగం నగర ఉపాధ్యక్షుడు , జిల్లా కాపు యువత నాయకుడు దూలం ప్రసాదు(శాండీ)**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 11** కాపు నేత, మాజీ మంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాంబాబు , మరో బీసీ మంత్రి జోగి రమేష్ ల ఇళ్ళపై కొంతమంది కూటమి నాయకులు, గుండాలు దాడి చేయడం అమానుషమని వైఎస్ఆర్సిపి యువజన విభాగం నగర ఉపాధ్యక్షుడు , జిల్లా కాపు యువత నాయకుడు దూలం ప్రసాదు(శాండీ) ఖండించారు.
మంత్రి ఇంటి పైన, ఆఫీస్ పైన వాహనాలపై విచక్షణ రహితంగా విధ్వంసం సృష్టించడం ద్వారా ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదని, ఇటువంటి అరాచక ధోరణి మంచి పద్ధతి కాదని మండిపడ్డారు. అంబటిపై దాడి తీవ్రంగా ఖండించారు. కమ్మ వారి పాలన ల్లో ఈ దాడి కాపులపై జరిగిన దాడి గా అభివర్ణింస్తు, బడుగు ,బలహీన వర్గాల ను అణిచివేసేందుకు రెడ్ బుక్కు రాజ్యాంగం అమలు చేస్తున్నారని తామరాకు మీద నీటి బిందువులా ఏదోక రోజు పేలుతుందని, ఎగిరి పడవద్దని పేర్కొన్నారు. . ఇటువంటి అరాచకాలు పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం చర్య తీసుకోవాలని కాపులకు, కాపు నేతలకు రక్షణ కల్పించాలని కోరారు . పరిపాలన అంటే ప్రజల సంక్షేమం , విద్యా, వైద్య అభివృద్ధి చేపట్టడం మాని, నియంత్రత్వ ధోరణితో కక్ష సాధింపు చర్యలకు దిగడం తగదన్నారు. కూటమి ప్రభుత్వంలో క్యాబినెట్ మీటింగ్ లు ప్రజల సంక్షేమం , అభివృద్ధి కోసం కాకుండా తిరుమల లడ్డు కోసం జరపడం హాస్యస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు కోట్లాది రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పడిందని, ముందుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యార్థుల హాల్ టికెట్లు ఇచ్చేలాగా దృష్టి పెట్టాలన్నారు.
కాపు ఉద్యమ సమయంలో ముద్రగడ పద్మనాభం ని కూడా వారి కుటుంబ సభ్యులను సభ్య సమాజం తలదించుకునే విధంగా రోడ్డున ఇచ్చారని నేడు అంబటి రాంబాబుని వారి కుటుంబ సభ్యులను భయాందోళనకు గురి చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో కాపు జాతిని భయపెట్టాలని నేటి కూటమి నాయకులు తీరు ఉందని అంబటి రాంబాబు కి వారి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని జిల్లా కాపు యువత నాయకుడు దూలం ప్రసాదు(శాండీ)
డిమాండ్ చేశారు. కాపులంతా ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.

**కోట్లు విలువ చేసే కందుకూరి విద్యాసంస్థల స్థలాన్ని కబ్జా కు య త్నాలు...**

నగరం నడిబొడ్డున కోట్ల రూపాయలు విలువ చేసే స్థలాలను మహిళల విద్యాభివృద్ధికి వితరణ చేసిన కందుకూరి వీరేశలింగం పంతులు, రాజ్యలక్ష్మి మహిళా కళాశాల విద్యాసంస్థల స్థలాలను అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కుటిల యత్నాలు చేస్తున్నారని విమర్శించారు. హితకారిణీ సమాజానికి సొంత కులస్తులను బోర్డుగా వేయించుకున్నారని, బోర్డును అడ్డం పెట్టుకొని కందుకూరి విద్యాసంస్థల స్థలాల కబ్జాను అడ్డుకుంటున్న వైసీపీ కార్యకర్తల పైన, విద్యార్థుల పైన పోలీస్ జులుం తో అక్రమ కేసులు బనాయించడం విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని విమర్శించారు. కేసులు పెడితే చూస్తూ ఊరుకోబోమన్నారు. విద్యాసంస్థల అభివృద్ధి చేయక పోయిన పరవాలేదని, వేలాదిమంది విద్యాభివృద్ధి నిచ్చే స్థలాలను కబ్జా చేయడం దారుణమన్నారు. కబ్జా యత్నాలు విరమించుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## ట్రైబల్ వెల్ఫేర్ కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్.టి కమిషన్ చైర్మన్‌ను కలిసిన జిల్లా నాయకులు





**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 11:**పోలవరం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ కాంట్రాక్టు టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శారపు కృష్ణమూర్తి దొర ఆధ్వర్యంలో జిల్లా నాయకులు రాష్ట్ర ఎస్.టి కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డిని విజయవాడలోని కమిషన్ కార్యాలయంలో కలసి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలు, జీపీఎస్ పాఠశాలలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను ఈ సందర్భంగా విపులంగా వివరించారు.రాబోయే డీఎస్సీ-2026 నియామక ప్రక్రియలో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న 1268 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయుల పోస్టులను మినహాయించాలని ప్రధానంగా కోరారు.అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, రెగ్యులరైజేషన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ అంశంపై రాష్ట్ర ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ట్రైబల్ వెల్ఫేర్ మంత్రి, రాష్ట్ర ఎస్.టి కమిషన్ చైర్మన్, ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేల సమక్షంలో సమస్యను ప్రస్తావించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.వారి వినతిని స్వీకరించిన ఎస్.టి కమిషన్ చైర్మన్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మరియు రాష్ట్ర స్థాయి నాయకులు కే. లక్ష్మణ్, కె. రణదీప్, చి. సత్యనారాయణ, కె. శ్రవణ్ పడాల్, సత్తి పండు, ఎస్. కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ విజ్ఞాన విద్య పీఠం వార్షిక మహా సభలలో డాక్టర్ ఉమర్ అలీషా సద్గురు వర్యులతో యెగ్గిన నాగబాబు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 11.**తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో శ్రీ విశ్వ విజ్ఞాన విద్య, ఆధ్యాత్మిక పీఠం 98 వ వార్షిక మహాసభలలో బుధవారం డా. ఉమర్ అలీషా ఆశీస్సులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీదేవి మహంకాళి అమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు యెగ్గిన నాగబాబు.తీసుకున్నారు. పిఠాపురంలో ఆధ్యాత్మిక పీఠాలు హిందూ ధర్మానికి దోహదపడుతున్నాయని, రాష్ట్రంలో హిందూ మతానికి గురువులు, పీఠాధిపతులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని అన్నారు. ఉమర్ అలీషా ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com